జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 6 సంచిక 354 | హైదరాబాద్, మార్చి 16 గురువారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

## చలో రాజ్ భవన్....
# ఉద్రిక్తత



## సీఎల్పీ నేత భట్టి విక్రమార్క సహా పలువురు అరెస్టు

హైదరాబాద్: చలో రాజ్ భవన్ కి బయలుదేరిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్కను ఖైరతాబాద్ చౌరస్తా వద్ద పోలీసులు అరెస్టు చేశారు. ఖైరతాబాద్ నుంచి గోషామాల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో ఏఐసీసీ సెక్రెటరీ నదీమ్ జావిద్ రోహిత్ చౌదరి, పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి, ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షుడు రోహిన్ రెడ్డి తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా బట్టి విక్రమార్క మాట్లాడుతూ దేశంలోని ఆస్తులు ఒక్కరిద్దరికి కట్టబెడుతున్నారని ఆరోపించారు. దేశ సంపద దేశ ప్రజలకు చెందాలన్నారు. కాంగ్రెస్ ప్రజలకోసం పనిచేసింది కానీ, మోదీ వచ్చాక ఒక్కరిద్దరికే కట్టబెడుతున్నారని విమర్శించారు. ప్రజలకు చెందిన లక్షల కోట్ల సంపద అవినీతికి గురికాకుండా పోరాడాలని పిలుపునిచ్చారు.

**రాజ్యాంగం ఎందుకు మార్చాలో కేసీఆర్ చెప్పాలి: భట్టి విక్రమార్క**

దేశం ప్రమాదంలో పడిందన్నారు. రాహుల్ దేశం కోసం పాదయాత్ర చేశారని పేర్కొన్నారు. హిడెన్ బర్గ్ లో వచ్చిన కథనం ప్రపంచాన్ని షేక్ చేసిందన్నారు. ఈ దేశం నుండి మోదీని వదిలించుకోవాలన్నారు. అదానీపై మోదీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు.తమ పోరాటం ప్రజల కోసం, దేశం సంపద రక్షణ కోసమని స్పష్టం చేశారు. రాజ్ భవన్ కు వెళ్లి తమ నిరసన తెలపడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ప్రభుత్వం తమ నేతలను మధ్యలో అడ్డుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. పోలీసులు అడ్డుకున్నా ఛలో రాజ్ భవన్ కు వెళతామని అన్నారు.

## ఫోకస్
### అంతా అక్కడే!

న్యూఢిల్లీ: భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శులతో న్యూఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశమయ్యారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తెలంగాణ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, మిజోరం రాష్ట్రాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. మధ్యప్రదేశ్, కర్ణాటకలో ఇప్పటికే బీజేపీ అధికారంలో ఉండగా రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లో ప్రధాన ప్రతిపక్షంగా ఉంది. తెలంగాణలో అధికారంలోకి వచ్చేందుకు కమలనాథులు తీవ్రంగా కసరత్తు చేస్తున్నారు. బీజేపీ ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న రాష్ట్రాల్లో ప్రభుత్వాల వైఫల్యాలను పెద్ద ఎత్తున ఎండగట్టాలని నిర్ణయించారు.

## అసిస్టెంట్ ఇంజినీర్ పరీక్ష రద్దు

హైదరాబాద్: టీఎస్‌పీఎస్సీ అసిస్టెంట్ ఇంజినీర్ పరీక్షను రద్దు చేస్తున్నట్లు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. ఈ నెల 5న అసిస్టెంట్ పరీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీస్ పరీక్ష సందర్భంగా ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారం వెలుగుచూడగా.. ఏఈ పోస్టులకు సంబంధించిన ఎగ్జామ్‌ను రద్దు చేస్తున్నట్లు పేర్కొంది. ఏఈ పోస్టులకు సంబంధించి పరీక్షను మళ్లీ నిర్వహిస్తామని, త్వరలోనే కొత్త తేదీలను ప్రకటించనున్నట్లు తెలిపింది. వివిధ ఇంజినీరింగ్ విభాగాల్లోని 837 అసిస్టెంట్ ఇంజినీర్లు, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజినీర్లు, టెక్నికల్ ఆఫీసర్లు, జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ల పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నెల 5న పరీక్ష జరగ్గా.. 55వేల మంది అభ్యర్థులు హాజరయ్యారు. పరీక్షలకు రెండు రోజుల ముందే ప్రశ్నాపత్రం లీకైనట్లు దర్యాప్తులో పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో పశ్నాపత్రాల లీకేజీ వ్యవహారాన్ని నిశితంగా గమనించిన తర్వాత పరీక్షను రద్దు చేయాలని నిర్ణయించినట్లు టీఎస్‌పీఎస్సీ తెలిపింది.

# ఎవరు కావాలి..?
## సమాధులు తవ్వే టోడా..? పునాదులు వేసేటోల్లా..?

- తెలంగాణ పథకాలు కాపీ కొట్టి కేంద్రం అమలు చేస్తుంది
- తెలంగాణ ఆచరిస్తుంది, దేశం అనుసరిస్తుంది
- ఛత్తీస్ ఘఢ్ పాలనంటే 2వేల ఫించన్ 5వందలౌతుంది
- చెన్నూరు కోసం రూ.1600 కోట్లతో ఎత్తిపోతల పథకం
- దేశం మొత్తం లో పండే వరి పంట ఒక్క తెలంగాణ లోనే పండుతుంది
- అభివృద్ధిని చూసి కేసీఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వాదించండి
- చెన్నూర్ బహిరంగ సభలో మంత్రి హరీశ్ రావు

( చెన్నూర్ ప్రజల సాగునీటి కష్టాలు తీరనున్నాయి. త్వరలో లక్ష ఎకరాలకు నీరందించే ఎత్తిపోతల పథకాన్ని రూ.1600 కోట్లతో నిర్మించడం జరుగుతుంది. దీనికి త్వరలో సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేస్తారు.
: మంత్రి తన్నీరు హరీష్ రావు )





మంచిర్యాల బ్యూరో, మార్చి 15, ప్రజాపాలన: తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి లో దూసుకు పోతుంది. తెలంగాణ పథకాలు కాపీ కొట్టి కేంద్రం అమలు చేస్తుంది. తెలంగాణ ఆచరిస్తుంటే , దేశం రాష్ట్రాన్ని అనుసరిస్తుందని ఈ తరుణంలో మనకు సమాధులు తవ్వే టోడు కావాలా...? పునాదుల వేసెటోల్లు కావాలా..? అంటూ చెన్నూర్ ప్రజలను ఉద్దేశించి రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. చెన్నూర్ నియోజకవర్గాలలో దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ప్రభుత్వం విప్, చెన్నూర్ శాసన సభ్యుడు బాల్క సుమన్ తో కలిసి ఆయన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు , ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్, భాజపాపై హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. "ఛత్తీస్ ఘఢ్ పాలన తెస్తామని రేవంత్ రెడ్డి అంటున్నారు. ఆ రాష్ట్ర పాలన తెలంగాణకు అవసరం లేదు. ఛత్తీస్ ఘఢ్ నుంచి వేలాది మంది ఇక్కడికి వలస వస్తున్నారు. తెలంగాణ ప్రజలు మరోచోటికి వలస వెళ్లాల్సిన పరిస్థితి వద్దు. మరోవైపు తెలంగాణ పథకాలనే కేంద్రం కాపీ కొడుతోంది. భాజపా నేతలు సీబీఐ, ఈడీ, ఐటీని నమ్ముకున్నారు. ప్రశ్నించిన వారిపై దర్యాప్తు సంస్థలతో దాడి చేయిస్తున్నారు" అని ఆయన ధ్వజమెత్తారు. **(మిగతా 2లో..)**

# మోడీ, ఈడీకి భయపడేది లేదు..
## ప్రజా కోర్టులోనే తేల్చుకుందాం: కేటీఆర్



కామారెడ్డి : తెలంగాణకు పట్టిన శని బీజేపీ.. మోడీకి, ఈడీకి, బోడికి భయపడేది లేదు.. భయపడేది దొంగలు. ప్రజల వద్దకు వెళ్లి ప్రజా కోర్టులో తేల్చుకుందాం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. ఎవరు నీతిమంతులో, ఎవరు అవినీతిపరులో.. ఎవరేం తప్పు చేశారో, ఒప్పు చేశారో.. 2023లో ప్రజలే తీర్పు ఇస్తారు అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఎన్నికలు రాగానే బీజేపీ, కాంగ్రెస్ నాయకులు వస్తారు. వారికి కర్రుకాల్చి వాత పెట్టాలి. కేసీఆర్‌ను మూడోసారి సీఎంగా ఎన్నుకోవాలి. కేసీఆర్‌ను కాపాడుకొని ఈ దేశానికి స్పష్టమైన సందేశం ఇద్దాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు. కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ బహిరంగ సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. రెండు రోజుల క్రితం తెలుగు సినిమా ఆర్ఆర్ఆర్ చిత్రంలోని నాటు నాటు పాటకు ఆస్కార్ అవార్డు వచ్చింది. ఈ దేశంలో అద్భుతమైన మహానటుడు ఉన్నాడు. అతన్నిపంపితే ఆస్కార్ తప్పకుండా వచ్చేది. 2014లో ఎన్నో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిండు. దేశం మొత్తం సంపద దోచి వాళ్ల దోస్తు ఖాతాలో వేస్తున్నాడు. వారి దగ్గర చందా తీసుకోని ప్రతిపక్ష పార్టీల మీద పడుతున్నాడు. పార్టీలను చీల్చి, ఎమ్మెల్యేలను కొని, దేశాన్ని ఆగం చేయాలని చూస్తున్నాడు. ఆయనను మహానటుడు అని ఉట్టిగానే అనలేదు. ఇలా నాటకాలు ఆడుతున్నందుకే మహానటుడు అని అన్నాను. రైతుల ఆదాయం డబుల్ చేస్తాను అన్నాడు. కానీ రైతుల ఆదాయం రెట్టింపు కాలేదు. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తా అని అన్నాడు. ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు. నల్లధనం తెస్తానని చెప్పిండు.

**కాంగ్రెస్‌కు ఎందుకు ఛాన్స్ ఇవ్వాలి..?**

55 ఏండ్లు కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే ఒక్క మంచి పని కూడా చేయలేదని కేటీఆర్ ధ్వజమెత్తారు. పాదయాత్రలు చేస్తూ ఒక్క ఛాన్స్ ఇవ్వండి అని అడుగుతున్నాడు. 10 ఛాన్స్‌లు ఇచ్చారు. 50 ఏండ్లు అవకాశం ఇచ్చినప్పుడు కరెంట్, నీళ్లు, విద్య ఇవ్వనోడు.. ఇవాళ వచ్చి ఒక్క ఛాన్స్ ఇవ్వండి అని అడుగుతున్నాడు. ఇలా అడగడంతో వాళ్లు పిచ్చోళ్లా? మనం పిచ్చోళ్లామా..? ఆలోచించాలి. నిన్న మొన్నటి దాకా మనల్ని చావగొట్టింది కాంగ్రెసోళ్లే. ఒక్క లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కట్టలేదు. పెన్షన్లు ఇవ్వడం చేతకాలేదు. అసలు కాంగ్రెస్‌కు ఎందుకు ఇవ్వాలి ఛాన్స్‌లు. కాంగ్రెసోళ్లను పట్టించుకోవద్దు. అద్భుతమైన ఎమ్మెల్యే హన్మంత్ షిండేను 72 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించాలి.

**నిజాం సాగర్ బ్రిడ్జిని ప్రారంభించిన మంత్రి కేటీఆర్**

నిజాంసాగర్ – పిట్లం రహదారిలో మంజీరా నది పై నూతనంగా రూ. 25 కోట్లతో బ్రిడ్జిని ప్రారంభించారు. ఈ బ్రిడ్జిని ప్రారంభించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ బ్రిడ్జి ప్రారంభంతో తెలంగాణ – కర్ణాటక రాష్ట్రాల మధ్య రాకపోకలు సాఫీగా సాగనున్నాయి.కామారెడ్డి జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి కేటీఆర్‌కు స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ శోభరాజు, జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే, ఆర్మూర్ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్సీ రాజేశ్వర్‌తో పాటు పలువురు స్వాగతం పలికారు.

పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004
E-mail : ambedkarrajaneethimovement@gmail.com website : www.puleambedkarrajyadhikarasamithi.com
ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి
బహుజన మిత్రులారా !
జై భీమ్
భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.
అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటునారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు, ఫూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్‌గారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించు కుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాగుదాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.
సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.
ప్రధాన ఆశయాలు
సమసమాజ స్థాపనకు ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) అశయాల పట్ల అవగాహన కల్పించడానికి రండి కదలి రండి.
1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేద వాడిని ఇంకా పేదవాడుగా.... గుడిసెలను ఇంకా పూరిగుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్య కులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత (మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్) అని ప్రతిపాదిస్తుంది.
5. డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం, క్రిస్టియన్, ఎస్సీ, ఎస్టీ, బుద్ధిస్టులకు సేపరేట్ ఎలక్టోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.
6. సమతా కులం : కులాంతర వివాహం చేసుకున్న వారి యొక్క పిల్లలకు సమతా కులంగా నామకరణం చేస్తే ప్రభుత్వం అంగీకరించాలి. ఆ నవ తరానికి ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, విద్యా రంగాలలో ప్రాముఖ్యత ఇవ్వాలి మరియు వారి తల్లిదండ్రులకు ప్రాముఖ్యతతో కూడిన రక్షణ కల్పించాలి. తద్వారా 150 సంవత్సరాలలో అంబేడ్కర్ కోరుకున్న కుల రహిత సమాజాన్ని చూడవచ్చు.
ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్క ప్రతిపాదనను అంగీకరించినా... వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా http://www.puleambedkarrajyadhikarasamithi.com/ వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించు కునేందుకు రండి.. కదలి రండి...
కమిటీల నిర్మాణం
రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాలనుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది
Contact No : 7660027683

## ప్రభుత్వ కలప డిపోలో వేలం



జన్నారం, మార్చ్ 15, ప్రజాపాలన: మండలంలోని ప్రభుత్వ కలప డిపోలో వేలం జరిగిందని మండల అటవీ క్షేత్రాధికారి మాధవరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కలప డిపోలో వేలం నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2022-2023 సంవత్సరము ముగింపు సందర్భంగా ఈ వేలం పాట నిర్వహిస్తున్నమన్నారు. కలప డిపోలో 21 లాట్ల విక్రయం జరిగిందన్నారు. కలప7.938 సెంటీమీటర్ల కలప విక్రయం కొనుగోలు జరిగిందన్నారు. కడప విక్రమ్ ద్వారా 3, 74900 రూపాయలు ఆదాయం ప్రభుత్వానికి వచ్చాయన్నారు. కడప అవసరం ఉన్న వారు ఈ టింబర్ డిపోలో కలపను వేలంలో పాడి వినియోగదారులు దక్కించుకున్నారన్నారు. ఈ కలప వేలంలో అధిక సంఖ్యలో వినియోగదారులు పాల్గొన్నరన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ అధికారులు, వినియోగదారులు పాల్గొన్నారు.

## ఎవరు కావాలి..?

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ వాళ్ళు చెప్పే ఛత్తీస్ ఘఢ్ పాలనంటే 2వేల ఫించన్ 5వందలైతదని అన్నారు. చెన్నూరు దశ దిశ మారుతోందన్న మంత్రి చెన్నూరులో రూ.1600 కోట్లతో లక్ష ఎకరాలకు నీరందించే ఎత్తిపోతల పథకం కూడా మంజూరైందని తెలిపారు. దీనికి సంబంధించి టెండర్లు పూర్తయ్యాయని, త్వరలో సీఎం కేసీఆర్ చేతుల మీదుగా శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తాం" అని తెలిపారు.

**అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రులు.**

చెన్నూర్ నియోజకవర్గం లో దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ప్రభుత్వం విప్, చెన్నూర్ శాసన సభ్యుడు బాల్క సుమన్ తో కలిసి నీటిపారుదల, ఆర్థిక శాఖామంత్రి తన్నీరు హరీష్ రావు పలు అభివృద్ధి పనులను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా "మంచిర్యాల జిల్లాలోని ఇందారం వద్ద రూ.37 కోట్లతో రోడ్ పై ఓవర్ బ్రిడ్జి అభివృద్ధి కార్యక్రమం . రూ. 22 కోట్లతో 100 పడకల ఆస్పత్రి, రూ.3కోట్లతో స్టేడియం, రూ.4కోట్లతో బస్ డిపో, రూ.18 కోట్లతో బట్టర్ ఫ్లై లైట్లు, నస్పూర్లో రూ.3.50 కోట్లతో ఔషధ గిడ్డంగి, మంచిర్యాల జిల్లా జైపూర్, భీమారం, చెన్నూర్ మండలాల్లో రూ.210 కోట్ల విలువైన 30 అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. చెన్నూరులో 100 పడకల ఆస్పత్రి, గ్రంథాలయాలు, వీధిలైట్ల ఏర్పాటును ఆయన ప్రారంభించారు. ఇలా చెప్పుకుంటూ పోతే మొత్తం రూ.210 కోట్లతో 30 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు చేశారు.

## మహిళా పొదుపు సంఘం 24వ వార్షిక మహాసభ



శంకరపట్నం మార్చి15 ప్రజాపాలన విలేఖరి:శంకరపట్నం మండల కేంద్రం కేశవపట్నం గ్రామంలో బుధవారం అధ్యక్షురాలు గోదరి ఉమ ఆధ్వర్యంలో శ్రీ కేశవ మహిళా పొదుపు సంఘం 24వ వార్షిక మహాసభ నిర్వహించారు. ఈ మహాసభ కి ముఖ్యఅతిథిగా మండల మహిళా సంఘాల పొదుపు సమితి అధ్యక్షురాలు బక్కి సునీత హాజరై మాట్లాడుతూ.. గ్రామంలోని మహిళలందరూ ఈ పొదుపు సంఘాలలో సభ్యులుగా చేరి వారి యొక్క ఆర్థిక అవసరాలను తీర్చుకోవాలని, నేటి సమాజంలో స్త్రీలందరికీ ఆర్థిక అక్షరాస్యత అవగాహన అవసరమని, మహిళలకు పొదుపు వారి కుటుంబానికి ఆర్థిక బాటగా ఉంటుందని సభ్యులకు తెలియజేశారు. అనంతరం ఈ మహాసభలో పొదుపు సంఘం గణకురాలు న్యాలం భాగ్యలక్ష్మి వార్షిక ఆదాయ, వ్యయాలు, పొదుపుల నివేదికను సభ్యులకు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో పొదుపు సంఘం పాలకవర్గ సభ్యులు, సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ నామా జన్మదిన వేడుకలు

బోనకల్, మార్చి 15 ప్రజాపాలన ప్రతినిధి : మండల కేంద్రమైన బోనకల్, రావినూతల గ్రామాల్లో ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక వృద్ధాశ్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు నామ నాగేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా కేకును కట్ చేసి, స్వీట్స్ ను పంచి పెట్టారు, అనంతరం వృద్ధులకు పండ్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా చేబ్రోలు మల్లికార్జునరావు మాట్లాడుతూ ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరావు నామా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఇప్పటికే ఆయన సేవలు పట్ల జిల్లా ప్రజల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆయన సేవలు మరింత విస్తృతం చేయాలని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. రావినూతల గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్ టిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నామా నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు నామా నాగేశ్వరరావు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండి, ప్రజలకు మరింత సేవలు అందించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు రైతుబంధు మండల కన్వీనర్ వేమూరి ప్రసాద్ మండల కార్మిక సంఘం నాయకులు బంధం నాగేశ్వరరావు మాజీ జడ్పీటిసి బానోతు కొండా, టిఆర్ఎస్ పార్టీ మండల మైనార్టీ సెల్ నాయకులు షేక్ హుస్సేన్, ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ సైదా, ఇటికాల శ్రీనివాసరావు, కాకాని శ్రీను, పారా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో విద్యావ్యవస్థ నిర్వీర్యం: అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు, మార్చి 15, ప్రజాపాలన : ప్రభుత్వ అసమర్థ నిర్ణయాలతో విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసి, లక్షలాదిమంది పేద విద్యార్థులను ప్రభు త్వ విద్యకు దూరం చేస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. బుధవారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన ప్రసంగిం చారు. పాఠశాలల విలీన ప్రక్రియతో లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారమయంగా మారిందన్నారు. ప్రభుత్వ పాఠశాలను బలోపే తం చేయాల్సిన ప్రభుత్వం వాటిని మూసివేత దిశగా చర్యలు చేపడుతుందన్నారు. దీంతో పేద ప్రజల ఉన్నత చదువులు మధ్యలోనే ఆగిపోతు న్నాయన్నారు. పాఠశాలల విలీనం పేరుతో పాఠశాలలను మూసివేస్తూ ప్రభుత్వ విద్యకు మంగళం పాడుతుంద న్నారు. ప్రభుత్వ ఆలోచనతో నిర్ణయాల వల్ల విద్యా వ్యవస్థ నిర్వీర్యం అవుతుందన్నారు. సీనియ ర్ మంత్రి బొత్స సత్యనారాయణ విద్యాశాఖకు మంత్రిగా ఉ న్నారన్నారు. వాస్తవాలను కప్పిపుచ్చి వారికి అనుకూలంగా ఉన్న విషయాలను మాత్రమే సభ దృష్టికి తీసుకువచ్చారని పేర్కొన్నారు. 2021 -22 సంవత్స రం విద్యా సంవత్సరంలో ప్రభుత్వపాఠశాలలో 44,29569 మంది విద్యార్థులు ఉ ంటే ఈ సంవత్సరం 4031239 మాత్రమే ఉన్నారు. సుమా రు 398330 మంది ప్రభుత్వ పాఠశాలల నుంచి బయటకు వెళ్లారని పేర్కొన్నారు. 2021-22 సంవత్సరానికి ఈ సంవత్సరానికి మధ్య 4 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల నుంచి ప్రైవేటుకు వెళ్లారని వివరించారు. ప్రభుత్వం ఏ స్కూల్ ను అధికారికంగా మూసి వేయ కుండా కూడా నిలిపి వేస్తుందన్నారు. 3627 పాఠశాలలో 250 మీటర్ల లోపు పాఠశాలలను 3,4,5 తరగతులలో వేలాది మంది పిల్లల భవి ష్యత్తును కాల రాశారన్నారు. ఆ తరగతులను మిగతా పాఠశాలలో విలీనం చేశారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది 3,4,5 వ తరగతుల విద్యార్థులు ఈ రోజు 2,4,5 కిలోమీటర్లు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. సుదూర ప్రాంతాలకు చిన్నపిల్లలు వెళ్లలేక, వారిని పాఠశాలకు తీసుకువెళ్లే వారు లేక చదువులు మానిపిస్తు న్నారన్నారు. కూలీనాలీ చేసుకునే పేదప్రజలు వారిని దూర ప్రాంతాలకు పంపలేక చదువులు ఆపే స్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠ శాలను విలీనం పేరుతో మూసివేసి పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ విధానా లతో దూర ప్రాంతాలకు చిన్నపిల్లలు వెళ్లలేక, తల్లిదండ్రులు పిల్లల చదువులను మధ్యలోనే మానేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యను పేదలందరికీ అందిస్తామని గొప్పలు చెబుతూ, విలీనం పేరుతో పాఠశాలలను మూసివేయడం ఈ ప్రభుత్వానికి తగదన్నారు. ఈ రకంగా మళ్ళీ 8412పాఠశాలలని మూసివేసేందుకు రంగం సిద్ధంచేశారని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యకు స్వస్తి చెప్పేలా ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయన్నారు. నాడు నేడు పేరుతో రకరకాల కార్యక్రమాలు చేస్తున్నారని చెప్తున్నారు, కానీ ఆచరణలో సాధ్యం కావడం లేదన్నారు. కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్న ప్రభుత్వం ప్రభుత్వపాఠశాలను ఎందుకు మూసివేస్తుందని ప్రశ్నించారు. కనీస మౌలికవసతులు లేకపోవడం దారుణమ న్నారు.

## ప్రజల సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుంది



లక్షటిపెట్ , మార్చి15, ప్రజాపాలన:ప్రజల సంక్షేమం, అభివృద్ధి దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్రావు నేతృత్వంలో ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. బుధవారం జిల్లాలోని లక్షెట్టిపేట పట్టణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు రాష్ట్ర అటవీ, పర్యావరణ, శాస్త్ర-సాంకేతిక, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసనసభ్యులు బాల్క సుమన్, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, వైద్య విద్య విధాన పరిషత్ కమీషనర్ అజయ్, మంచిర్యాల, బెల్లంపల్లి నియోజకవర్గాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్రావు, దుర్గం చిన్నయ్యతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో మంచిర్యాల జిల్లా శరవేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. జిల్లాలోని లక్షెట్టిపేటలో 8 కోట్ల 50 లక్షల రూపాయలతో నూతన ఆసుపత్రి భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేయడం జరిగిందని, మంచిర్యాలలో వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నాలుగు దశాబ్దాల మంచిర్యాల జిల్లా ఏర్పాటు కలను తెలంగాణ ప్రభుత్వం నిజం చేసిందని, దేశంలో ప్రతి 1 లక్ష జనాభాకు 19 ఎం.బి.బి.ఎస్. సీట్లతో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైద్య కళాశాలల ఏర్పాటులో భాగంగా మొదటి విడతలో మంచిర్యాలకు కళాశాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేస్తున్న సమీకృత కలెక్టరేట్ భవన ప్రారంభోత్సవాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా చేసుకుందామని, వైద్యంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే 3వ స్థానంలో ఉందని తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యుల ప్రతిపాదన మేరకు జిల్లాలోని రైతులకు ఉపయోగకరంగా లక్షెట్టిపేటలోని గూడెం ఎత్తిపోతల పథకంకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటుకు కృషి చేస్తామని, లక్షెట్టిపేటలో ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని 6 నెలల లోగా పూర్తి చేసి అవసరమైన వైద్యాధికారులు, సిబ్బంది, పరికరాలు సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని, బస్తీ దవాఖాన మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల తొలగింపు హక్కులను హరించడమే..

### కంటోన్మెంట్ పరిధిలో ఓట్ల తొలగింపుపై రక్షణ మంత్రికి కేటీఆర్ లేఖ



ఓట్ల తొలగింపు హక్కులను హరించడమేనని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి కేటీఆర్ అన్నారు. కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఓట్ల తొలగింపుపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు కేటీఆర్ లేఖ రాశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఐదు సంవత్సరాలలో ఓటర్ల సంఖ్య తగ్గిందని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడుతూ వీరికి ఎన్నికల్లో పాల్గొని హక్కు కల్పించాలని కోరారు. కంటోన్మెంట్ పరిధిలో తొలగించిన 35వేల ఓటర్ల పేర్లను తిరిగి జాబితాలో చేర్చాలని, ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో ఉన్న 35వేల మంది పౌరుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి అక్రమంగా తొలగించారని పేర్కొన్నారు. కంటోన్మెంట్ పరిధిలో రక్షణశాఖ ఆధ్వర్యంలో ఉన్న భూమిలో అక్రమంగా నివసిస్తున్నారన్న అర్థం లేని కారణంతో, అర్హత కలిగిన వారిని ఓట్ల జాబితా నుంచి తొలగించారన్నారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి 75 సంవత్సరాలుగా కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలో శాశ్వతంగా నివాసాలు ఏర్పాటు చేసుకున్న కుటుంబాల హక్కులకు భంగం కలిగించేలా.. అక్రమంగా, రాజ్యాంగ వ్యతిరేకంగా ఓట్ల తొలగింపు కార్యక్రమం జరిగిందని కేటీఆర్ ఆరోపించారు.

**రాజ్యాంగ వ్యతిరేకంగా ఓట్ల తొలగింపు**

తొలగించిన ఓటర్లకు కానీ, వారి కుటుంబాలకు కానీ ఎలాంటి షోకాజ్ నోటీస్ ఇవ్వకుండా ఓటర్ల జాబితా నుంచి తొలగించారన్నారు. భారతదేశ పౌరులుగా తెలంగాణ రాష్ట్రంలో శాశ్వతంగా నివాసముంటున్న వీరి ఉనికిని ప్రశ్నార్థకం చేసేలా, వారికి రాజ్యాంగం కలిగించిన ఓటు హక్కును దూరం చేయడం అక్రమమన్నారు. బోర్డ్‌కు, విద్యుత్ శాఖకు, వాటర్ సరఫరా శాఖలకు బాధ్యత కలిగిన పౌరులుగా దశాబ్దాలుగా వీరు పన్నులు, బిల్లులను చెల్లిస్తూ వస్తున్నారన్నారు. గతంలోనూ కంటోన్మెంట్ బోర్డు ఎన్నికల్లో శాసనసభ పార్లమెంట్ ఎన్నికల్లోను తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం కంటోన్మెంట్ బోర్డు వీరి హక్కులను హరించేలా ఏకపక్షంగా ఓటర్ల జాబితా నుంచి తొలగించిందన్నారు. అక్రమంగా నివాసం ఉంటున్నారని కంటోన్మెంట్ బోర్డు చెప్పిన కారణం సాహేతుకంగా లేదని అన్నారు. ఇప్పటిదాకా దేశంలోని ఏ న్యాయస్థానం కానీ, స్వయంగా కంటోన్మెంట్ బోర్డు కానీ వీరు అక్రమంగా నివసిస్తున్నారని అధికారికంగా తేల్చలేదన్నారు.

**అక్రమ నివాసమని రుజువులు లేకుండానే..**

తొలగించిన ఓటర్లను అక్రమంగా నివాసం ఉంటున్నారని రుజువు చేయకుండానే, నేరుగా వారిని ఓటర్ల జాబితా నుంచి తొలగించడం అన్యాయమన్నారు. 2018 లో 1,91,849 ఓటర్లు ఉంటే ఈ రోజు వారి సంఖ్య 1,32,722 కు తగ్గడం దురదృష్టకరమన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు చేపడుతున్న ఇలాంటి రాజ్యాంగ వ్యతిరేక చర్యల వలన భారతదేశంలో ఎక్కడ లేని విధంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్లో గత ఐదు సంవత్సరాలుగా ఓటర్ల జాబితాలోని పౌరుల సంఖ్య పెరగకుండా తగ్గిందన్నారు.

## చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

**ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**ఎంపీ సహకారంతో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ**

**ముఖ్య అతిథిగా ఎంపీ సతీమణి సీత**







చేవెళ్ల మార్చి 15, (ప్రజాపాలన):చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అనిచేవెళ్ల శాసనసభ్యులు కాలేయాదయ్య, ఎంపీ రంజిత్ రెడ్డి సతీమణి సీత లు అన్నారు. బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులకు ఎంపీ రంజిత్ రెడ్డి సహకారంతో పరీక్ష ప్యాడ్స్ లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, ఎంపీ రంజిత్ రెడ్డి సతీమణి సీత పాల్గొని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...చదువుకుంటే విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సమయం దగ్గర ఉంది కనుక ప్రతి విద్యార్థి బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలనీ అన్నారు. 10వ తరగతులో మంచి ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు, చదువుకున్న పాఠశాలకు, ఊరికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు పరీక్ష సమయంలో ఎలాంటి భయాందోళనకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షను రాయాలని సూచించారు. విద్యార్థులకు ఉపయోగపడే ఈ కార్యక్రమం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి విజయలక్ష్మి రమణ రెడ్డి, వైస్ ఎంపీపీ కర్నే శివప్రసాద్, జడ్పీటీసీ సభ్యులు మర్పల్లి మాలతి కృష్ణరెడ్డి, సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్,నియోజకవర్గం యూత్ అధ్యక్షులు వనం లక్ష్మికాంత్ రెడ్డి,సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షులు శేరి శివారెడ్డి, అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత అల్లాడ ఎంపిటిసి సత్యనారాయణ చారి, ఏఎంసి డైరెక్టర్ ఫయాజుద్దీన్, గడ్డమీది శేఖర్,వివిధ గ్రామాల సర్పంచులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోకస్ అంతా అక్కడే!

(మొదటి పేజీ తరువాయి)

అదే సమయంలో అధికారంలో ఉన్న మధ్యప్రదేశ్, కర్ణాటకలో తిరిగి అధికారంలోకి వచ్చేందుకు అమలు చేయాల్సిన వ్యూహాలపై లోతుగా చర్చించారు.

## పీర్జాదిగూడలో నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ పనుల్లో వేగం పెంచాలి: మేయర్ జక్క వెంకట్ రెడ్డి





మేడిపల్లి, మార్చి 15 (ప్రజాపాలన ప్రతినిధి) పీర్జాదిగూడ కమాన్ నుండి ప్రతాప్ సింగారం క్రాస్ రోడ్డు వరకు చేపట్టిన నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ పనులలో వేగం పెంచాలని మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధికారులతో కలిసి రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు తగు సూచనలు చేయడంతో పాటు రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు విస్తరణ పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన మేయర్ నాణ్యతలో రాజీలేకుండా మరింత వేగంగా పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అభివృద్ధి చెందుతున్న నగరం మరింత విస్తరిస్తున్న క్రమంలో పెరుగుతున్న జనాభాకు సరిపడ మౌలిక వసతుల కల్పన కొరకు మున్సిపల్ కార్పోరేషన్ బృహత్తర ప్రణాళికలను అములు చేస్తుందని మేయర్ ఈ సందర్భంగా అన్నారు. ఇందులో భాగంగా కార్పొరేషన్ పరిధిలోని పీర్జాదిగూడ కమాన్ నుండి ప్రతాప్ సింగారం క్రాస్ రోడ్డు వరకు నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఇరువైపులా డ్రైనేజి నిర్మాణంతో పాటు ఇప్పటికే వినియోగంలో ఉన్న పాత సి.సి లైన్ల స్థానంలో ప్రజల అవసరాల నేపథ్యంలో 200 డయా కలిగిన పైప్ లైన్ నిర్మాణ పనులు జలమండలి అద్వర్యంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అదేవిదంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, స్థంబాలను మార్చే ప్రక్రియ పనులు సుమారు 75 శాతం పూర్తయిందని తెలిపారు. పాత గ్రామంలో రోడ్డు విస్తరణకు ప్రజల స్వచ్ఛంద సహకారం వల్ల ప్రభుత్వం టిడిఆర్ బాండ్స్ త్వరగా అందిస్తుండటంతో గృహ యజమానులు తమ ఇళ్లను వెనక్కి జరుపుతుండడంతో రోడ్డు విస్తరణ పనులు జాప్యంలేకుండా జరుగుతున్నాయన్నారు. మిగిలిన వారికి కూడా త్వరలోనే టిడిఆర్ అందజేయాలని మేయర్ అధికారులకు ఆదేశించారు. రోడ్డు విస్తరణ పనులు నిర్ణిత గడువు లోపు పూర్తి చేయాలని అధికారులను మేయర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మద్ది యుగేందర్ రెడ్డి, కౌడే పోచయ్య, టిపిఎస్ రాజీవ్ రెడ్డి, విద్యుత్ అధికారులు, జలమండలి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వలస దేశంలో మంచి మనసు చూపిన గల్ఫ్ కార్మికుడు



జన్నారం, భారత్ 15, ప్రజాపాలన: వలస దేశంలో మంచి మనసు చూపడం జరిగిందని మంచిర్యాల జిల్లా రాంపూర్ గ్రామం, మండల్ జన్నారం మండలం రాంపూర్ గ్రామానికి చెందిన బుక్య లక్ష్మణ్ గత కొన్ని సంవత్సరాల నుంచి సౌదీ అరేబియాలో డ్రైవర్ గా పనిచేస్తున్నాడని ఇటీవల గుండె నొప్పి రావడం వలన యజమాని తీసుకొని హాస్పిటల్లో చెకప్ చేయించడం జరిగిందని రఫీక్ చరవాణి ద్వారా తెలిపారు. మంగళవారం రాత్రి వైద్యులు పరీక్షించి ఆపరేషన్ చేయాలని చెప్పారు. ఈ ఆపరేషన్ చేయడానికి 0ం పాజిటివ్ రక్తము కనీసం 12 యూనిట్లు కావాలని చెప్పారు. వలస కార్మికుడైన లక్ష్మణ్, సోషల్ వర్కర్ అబ్దుల్ రఫిక్ తెలియజేయడం జరిగిందన్నారు. తోటి వలస గల్ఫ్ కార్మికుల సహాయం తీసుకొని 12 యూనిట్ల %ా%ం పాజిటివ్ రక్తాన్ని ఆస్పత్రి వైద్యులకి ఇవ్వడం జరిగిందన్నారు. లక్ష్మణ్ కు ఆస్పత్రి వైద్యులు ఆపరేషన్ విజయవంతం చేయడంతో యజమాని, సామాజిక కార్యకర్త అబ్దుల్ రఫీక్, రక్తం ఇచ్చిన గల్ఫ్ కార్మికుల సంస్థ సభ్యులను అయన అభినందిచ్చారు

## ఘనంగా ప్రపంచ వినియోగదారుల దినోత్సవం



జన్నారం, మార్చ్ 15, ప్రజాపాలన: ప్రపంచ వినియోగదారుల దినోత్సవ సందర్భంగా మండల వినియోగదారుల కన్వీనర్ బాలసాని శ్రీనివాస్ గౌడ్ ఘనంగా జరిపారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రగతి వినియోగదారుల మండలి ఆధ్వర్యంలో విలేకరులతో ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నైనది డబ్బులు చెల్లించి పొందే సేవలన్నీ వినియోగదారుల ఫోరం పరిధిలోకి వస్తుందన్నారు. ఎవరైనా వినియోగదారులు వారి సేవలలో ఎటువంటి అన్యాయం జరిగిన మా యొక్క ఫోరమ్ను సంప్రదించి వారికి కావలసిన న్యాయ సలహాలు సూచనలు పొందగలన్నారు. మండలంలోని వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కన్వీనర్ గాజుల కోట మల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల సురేష్, సభ్యులు ఉల్లాల నరస గౌడ్, దాసరి శ్రీనివాస్, కూడాల శ్రీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ మధ్య రైల్వే నుండి 2023, మార్చి 18న

# ప్రారంభం కానున్న మొదటి భారత్ గౌరవ్ రైలు

**ఈ రైలు భారతదేశంలోని ముఖ్యమైన చారిత్రక, సాంస్కృతిక ప్రదేశాలను మరియు పుణ్యక్షేత్రాలను కలుపుతూ దేశంలో పర్యాటకాన్ని ప్రోత్సహిస్తుంది. ఈ పర్యటన ఐ ఆర్ సి టి సి ద్వారా నిర్వహించబడుతుంది మరియు రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రయాణికులు ఎక్కేందుకు ,దిగే సౌకర్యాన్ని అందిస్తుంది**





రైల్వే మంత్రిత్వ శాఖ దేశంలోని విశిష్టమైన ప్రదేశాలను సందర్శించేందుకు మరియు భారతదేశ గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని చాటిచెప్పే లక్ష్యంతో రైలు ప్రయాణం ద్వారా అనుసంధానించడానికి 'భారత్ గౌరవ్' రైలు అనే పేరుతో ఈ రైలును ప్రవేశపెట్టింది. దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో ఇండియన్ రైల్వేస్ క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐ ఆర్ సి టి సి ) మొదటి సర్వీస్ ప్రొవైడర్‌గా నమోదు చేసుకుంది. ఐ ఆర్ సి టి సి యొక్క మొదటి భారత్ గౌరవ్ టూరిస్ట్ ట్రైన్ సర్వీస్‌ను 18 మార్చి , 2023న దక్షిణ మధ్య రైల్వే నుండి ప్రారంభం కానుంది . ఈ రైలు పేరును 'పుణ్యక్షేత్ర యాత్ర: పూరీ – కాశీ – అయోధ్య' యాత్ర గా నామకరణం చేసారు . ఈ రైలు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి మొదలై రెండు తెలు గు రాష్ట్రాల లోని ఆయా స్టేషన్ లలో ప్రయాణికుల ఎక్కేందుకు /దిగేందుకు మార్గంలోని ముఖ్యమైన రైల్వే స్టేషన్‌లలో ఆగుతుంది. ఇందుకు సంబంధించి, ఈ రైలు యొక్క విశేషాలను అలాగే ప్రాముఖ్యతను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్ ఈరోజు 15 మార్చి 2023 న సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో పత్రిక సమావేశం నిర్వహించారు . ఈ సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే ఎ జి ఎం శ్రీ పి. ఉదయ్ కుమార్ రెడ్డి, సికింద్రా బాద్ డిఆర్ఎం శ్రీ అభయ్ కుమార్ గుప్తా, ఐఆర్‌సిటిసి గ్రూప్ జనరల్ మేనేజర్ శ్రీ పి. రాజా కుమార్‌తో పాటు రైల్వే ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. ఈ పత్రిక సమావేశాన్ని ఉద్దేశించి శ్రీ అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ, ఐ ఆర్ సి టి సి నిర్వహిస్తున్న "పుణ్యక్షేత్ర యాత్ర: పూరి – కాశి – అయోధ్య" భారత్ గౌరవ్ పర్యటన అనేక చారిత్రక మరియు పుణ్యక్షేత్రాలను ఒకేసారి సందర్శించాలనుకునే రైలు ప్రయాణీకులకు గొప్ప అవకాశం అని పేర్కొన్నారు. ఈ యాత్ర మార్చి 18 నుంచి 26 మార్చి 2023 వరకు 8 రాత్రులు మరియు 9 పగలు సాగే ఈ పుణ్యక్షేత్ర యాత్ర పూరీ , కోణార్క్, గయా, వారణాసి, అయోధ్య మరియు ప్రయాగ్‌రాజ్ వంటి ముఖ్యమైన ఆధ్యాత్మిక ప్రదేశాలను కవర్ చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ పర్యటన ప్రయాణికులకు వైవిధ్యమైన, సౌకర్యవంతమైన పర్యాటక అనుభూతిని అందిస్తుందని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఎంపిక చేయబడిన స్టేషన్ల నుండి అనగా సికింద్రాబాద్, కాజీపేట, ఖమ్మం, విజయవాడ, రాజమండ్రి, విశాఖపట్నం మరియు విజయనగరం స్టేషన్ లలో ప్రయాణికులు ఎక్కవచ్చు / దిగవచ్చు. వ్యక్తిగతంగా ప్రయాణించే సందర్భంలో ప్రయాణికులు తమ ప్రయాణ ప్రణాళికలో సరిపడు రైలు ,, వసతి, ఆహారం మొదలైన ప్రయాణ సంబంధిత విషయాలలో కలిగే అన్ని రకాల ఇబ్బందులను ఈ రైలు నివారిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ రైలు అన్నీ రకాల వసతులతో కలిసిన ప్యాకేజీతో సేవలను అందిస్తుంది . కాబట్టి ప్రయాణీకులు ఆ ఏర్పాట్ల గురించి ఏ మాత్రం ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. పర్యాటక రంగంలో విశేష అనుభవం ఉన్న ఐ ఆర్ సి టి సి అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత పర్యటన కార్యక్రమాలను ను రూపొందించింది. ఇది సౌకర్యవంతమైన, సురక్షితమైన మరియు సురక్షితమైన ప్రయాణ ఎంపికను అందిస్తుంది.

పర్యటన ముఖ్యాంశాలు:

పర్యటన పేరు పుణ్య క్షేత్ర యాత్ర: పూరి–కాశీ – అయోధ్య

వ్యవధి 8 రాత్రులు/9 పగలు

పర్యటన తేదీ 18.03.2023

పర్యటన/రైలు ప్రయాణ కూర్పుసికింద్రాబాద్ – పూరి – కోణార్క్ – గయ – వారణాసి – అయోధ్య – ప్రయాగ్‌రాజ్– సికింద్రాబాద్.

ప్రయాణికులు ఎక్కే /దిగు స్టేషన్లు సికింద్రాబాద్, కాజీపేట, ఖమ్మం, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, విశాఖపట్నం %డ% విజయనగరం

సీట్ల సంఖ్య 7 0 0 (స్లీపర్: 460, 3 ఏసీ: 192, 2 ఏసీ: 48)

కవర్ చేయబడిన గమ్యస్థానాలు మరియు సందర్శన ప్రాంతాలు ::

పూరి: జగన్నాథ దేవాలయం.

కోణార్క్: సూర్య దేవాలయం బీచ్.

గయ: విష్ణు పాద ఆలయం.

వారణాసి: కాశీ విశ్వనాథ ఆలయం కారిడార్, కాశీ విశాలాక్షి మరియు అన్నపూర్ణా దేవి ఆలయం. సాయంత్రం గంగా హారతి

అయోధ్య: సరయు నది వద్ద రామజన్మ భూమి, హనుమాన్‌గర్హి మరియు హారతి.

ప్రయాగ్రాజ్: త్రివేణి సంగమం, హనుమాన్ మందిర్ మరియు శంకర్ విమాన మండపం.

భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు యొక్క తదుపరి ప్రయాణ యాత్ర ఇదే ప్రయాణ ప్రణాళికతో 18 ఏప్రిల్ 2023 నుండి ప్రారంభమవుతుంది.

# నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్న టీఎస్పీఎస్సీ



ఆసిఫాబాద్ జిల్లా మార్చి15 (ప్రజాపాలన,ప్రతినిధి) : టిఎస్పి ఎస్సి పేపర్ లీకేజీ పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి, నిందితులపై చర్యలు తీసుకోవాలని, చైర్మన్ కార్యదర్శిని తొలగించాలని, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో గోడిసెల కార్తీక్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన నుండి ఉద్యోగ నియామకాలులేక ఎన్నో ఏళ్లుగా ఉద్యోగాల కోసం ఎదురుచూపులు చూస్తున్న నిరుద్యోగులు ఈలాంటి చర్యలతో తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. రూ లక్షలు వేచించి, విలువైన సమయం కేటాయించి, లక్షలాదిమంది నిరుద్యోగులు ఉద్యోగాలకు కోచింగ్ తీసుకుంటున్నారన్నారు. ఇంత జరుగుతున్నా కనీసం పట్టించు పోకుండా నిర్లక్ష్యం వహించిన బోర్డు చైర్మన్ జనార్దన్ రెడ్డి, కార్యదర్శి పాత్ర పైన, చాలా జరిపించాలని, ప్రభుత్వం స్పందించి చైర్మన్ ను తొలగించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డివైఎఫ్ఐ డిమాండ్ చేస్తుందన్నారు. టీఎస్పీఎస్సీ ద్వారా పేపర్లని స్వాధీనం చేసుకొని లిక్ చేసి నిరుద్యోగులకు తీరని అన్యాయం చేశారన్నారు. వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బోర్కుటే శ్యామ్ రావు, రాజ్ కుమార్, టికనంద్, పాల్గొన్నారు.

## మన ఊరు మనబడి పనులను త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు



ఆసిఫాబాద్ జిల్లా మార్చి15 (ప్రజాపాలన, ప్రతినిధి) "జిల్లాలో మనఊరు మనబడి" కార్యక్రమం కింద చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తో కలిసి, ఇంజనీరింగ్ అధికారులతో పాఠశాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థిని విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలతో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "మన ఊరు మనబడి" పథకం లో మొదటి విడతలో ఎంపికైన పాఠశాలలలో చేపట్టిన పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన పనులను పూర్తి చేసి ఎం. బి. రికార్డులను పూర్తి చేసి సంబంధిత హోటల్ లో నమోదు చేయాలని, గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్, రోడ్డు భవనాల శాఖల ఇంజనీర్లు, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనులను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించాలని, త్రాగునీరు, మూత్రశాలలు, విద్యుత్ పనులు, ప్రహరీ గోడ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని, వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం లోగా పనులు పూర్తిచేసి సిద్ధం చేయాలని తెలిపారు. మండలాల వారీగా పనులపై అధికారులతో సమీక్షించి, పనుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని, మార్చి మాసంతంలోగా పూర్తి చేసే విధంగా అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, మండల విద్యాధికారులు, ప్రత్యేక అధికారులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 16, మార్చి 2023

# ప్రతిపక్షమే లేని త్రిపుర కోసం బిజెపి పన్నాగం!

మార్చి రెండవ తేదీన వెలువడిన శాసనసభ ఎన్నికల ఫలితాలలో బాగా తక్కువ తేడాతో అయినా బిజెపి త్రిపురలో అధికారానికి వచ్చింది. ఆ ప్రకటన వెలువడింది మొదలు త్రిపురలో భయానక హింసాకాండ సాగుతోంది. పరిస్థితి ఇలా వుంటుందని ముందుగా ఊహించిందే. మార్చి 6 నాటికి, రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి మూకలు పాల్పడిన దాడులు, హింసాత్మక సంఘటనలు దాదాపు వెయ్యి వరకు వున్నాయి. సిపిఎం, వామపక్ష సంఘటన, కాంగ్రెస్ కార్యకర్తలు, మద్దతుదారులపై భౌతిక దాడులు జరిగాయి. వారి ఇళ్ళను తగలబెట్టారు. పార్టీ కార్యాలయాలను ధ్వంసం చేశారు. అన్నింటికంటే అత్యంత హేయమైన, విషపూరితమైన దాడి ఏమిటంటే ప్రజల జీవనోపాధులను దెబ్బతీయడం. రబ్బరు తోటలు, పంటలను తగలబెట్టడం, వారి ఇ-రిక్షాలను, వాహనాలను తిరగడానికి వీల్లేకుండా ధ్వంసం చేయడం వంటి చర్యలకు పాల్పడ్డారు. 2018 మార్చిలో జరిగిన ఎన్నికల్లో బిజెపి మొదటిసారిగా అధికారంలోకి వచ్చిన తర్వాత సరిగ్గా ఇదే తరహాలో హింస, భయోత్పాతం చోటు చేసుకుంది. వామపక్షాల కార్యకర్తల కుటుంబాలను బెదిరించడం, బలవంతంగా వసూళ్ళకు పాల్పడడం వంటి చర్యలతో ఐదేళ్ళూ పాలక పార్టీ ఇదే తరహా అణచివేతను కొనసాగించింది. ఈ కాలంలో సిపిఎం సభ్యులు, మద్దతుదారులు 25 మంది హత్యకు గురయ్యారు. ఈసారి, ప్రతిపక్షాలను అణచివేయడానికి అన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ, వామపక్షాలు, కాంగ్రెస్‌కు కలిపి 35 శాతానికి పైగా ఓట్లు వచ్చాయి. మరోవైపు బిజెపి సీట్లు, ఓట్లు రెండూ కూడా గణనీయంగా తగ్గిపోయాయి. దీంతో తీవ్ర ఆగ్రహం, నిరాశా నిస్పృహలతో బిజెపి ఇంత విచ్చలవిడిగా ఈ దాడులకు పాల్పడినట్లు కనిపిస్తోంది. ఎన్నికల్లో పాలక పార్టీ గెలిచినప్పటికీ ప్రతిపక్షంపై ఎందుకింత తీవ్రంగా, ఉధృతంగా దాడులకు తెగబడుతోందని త్రిపుర వెలుపల ప్రజలు ప్రశ్నించవచ్చు. ఇక్కడే వర్గ కోణం ముందుకు వస్తోంది. పశ్చిమ బెంగాల్‌లో మాదిరిగానే, త్రిపురలో కూడా దశాబ్దాల తరబడి సాగించిన ప్రజా ఉద్యమాలు, పోరాటాల ఫలితంగానే కమ్యూనిస్టు ఉద్యమం నిర్మితమైంది. సిపిఎం నిర్మాణాన్ని ధ్వంసం చేయడం, ఆ పార్టీకి మద్దతుగా వున్న ప్రజలను భయకంపితులను చేయడమే లక్ష్యంగా త్రిపురలో అణచివేత, హింస కొనసాగించాలన్నది బిజెపి ప్రణాళికగా వుంది. ఎన్నికల ముందు, ఆ తర్వాత కూడా... కమ్యూనిస్టు, వామపక్ష ఉద్యమంపై ఈ వర్గ దాడి కొనసాగుతోంది. కమ్యూనిస్టు ఉద్యమాన్ని నాశనం చేయాలన్నదే దాని లక్ష్యం. ఈ నెల 8వ తేదీన రెండవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన మాణిక్ సాహా ఈ సంఘటనలపై స్పందించిన తీరును బట్టే ఈ మొత్తం హింసాకాండ వెనుక పాలక పార్టీగా బిజెపి హస్తం వుందనేది స్పష్టమవుతోంది. కొన్ని బాధిత ప్రాంతాల్లో పర్యటించిన తర్వాత, సాహా మాట్లాడుతూ...ప్రతిపక్ష పార్టీ మద్దతుదారులు, స్వార్ధ ప్రయోజనాలు కలిగిన కొంతమంది రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో హింసను ప్రేరేపిస్తున్నారని అన్నారు. అంటే ఇక్కడ బిజెపిని అప్రతిష్ట పాల్జేయడానికి సిపిఎం, ఇతర ప్రతిపక్షాల కార్యకర్తలు తమ స్వంత ఇళ్ళకు, దుకాణాలకు, కార్యాలయాలకు తామే నిప్పంటించుకుంటున్నారన్నమాట! 2018కి ముందు తమ హయాంలో సిపిఎం, వామపక్ష సంఘటన కలిసి ప్రతిపక్షాన్ని అణచివేయడానికి ప్రయత్నించాయని దూషణలకు దిగడం మరో ఎత్తుగడ. ప్రధాని నరేంద్ర మోడీ కూడా ఈ తరహా అసత్యపు ప్రచారానికి పాల్పడ్డారు. త్రిపుర ఎన్నికల ప్రచార సభల్లో ఏవైతే మాట్లాడారో, అవే మాటలు మార్చి 2వ తేదీ సాయంత్రం న్యూఢిల్లీలో బిజెపి ప్రధాన కార్యాలయంలో విజయోత్సవాల్లో కూడా ప్రతిధ్వనించాయి. గతంలో ఒక పార్టీ జెండా మాత్రమే అగర్తలా, ఇతర చోట్ల ఎగరడానికి ఎలా అనుమతించబడిందనేది మోడీ పదే పదే చెప్పారు. మరే ఇతర పార్టీ పతాకమైనా ఎగరేయాలని అనుకునేవారు హింసాత్మక దాడులను ఎదుర్కొనాల్సి వుండేదన్నారు. అలా పాలక పార్టీగా సిపిఎం నియంతృత్వం గురించి బిజెపి పదే పదే మాట్లాడుతున్నదంతా ప్రస్తుత వాస్తవిక పరిస్థితుల ముందు పూర్తిగా తేలిపోయింది. ఉదాహరణకు వామపక్ష సంఘటన ప్రభుత్వం అధికారంలో వున్నపుడు, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా, రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి జెండాలు, బ్యానర్లు, హోర్డింగ్‌లు ఏర్పాటు చేయడం అనేకమంది పరిశీలకులను విస్మయపరిచింది. అంతకు ముందు కూడా, రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ వున్నపుడు, అగర్తలా చుట్టుపక్కల కాంగ్రెస్ జెండాలు ప్రధానంగా ఎగిరేవి. బిజెపి పాలనలో 2021 నవంబరులో అగర్తలా మున్సిపల్ ఎన్నికలు జరిగినపుడు రిగ్గింగ్ దారుణంగా జరిగింది. 51 సీట్లకు 51 సీట్లూ బిజెపినే గెలుచుకుంది. కానీ 1995 డిసెంబరులో, లెఫ్ట్ ఫ్రంట్ హయాంలో ఎన్నికలు జరిగినపుడు ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ మున్సిపల్ కౌన్సిల్‌లో మెజారిటీ సంపాదించింది. ఆ తర్వాత కూడా, కార్పొరేషన్‌లో కాంగ్రెస్ గణనీయమైన సంఖ్యలోనే సీట్లు గెలుచుకుంటూ వచ్చింది. తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ 40 శాతానికి పైగా ఓట్లు దక్కించుకుంది. గత ఐదేళ్ళలో బిజెపి పాలనలో ప్రతిపక్ష పార్టీల హక్కులు పూర్తిగా తిరస్కరించబడ్డాయి. ప్రజాస్వామ్యం, ప్రజాతంత్ర హక్కులు దారుణ అణచివేతకు గురయ్యాయి. ఈ ఐదేళ్ళలో 16 మంది సిపిఎం ఎంఎల్‌ఎలు తాము ఎన్నికైన చోట సాధారణ కార్యకలాపాలు సైతం నిర్వహించలేకపోయారు. ప్రజాప్రతినిధులుగా తమ నియోజక వర్గాల్లో స్వేచ్ఛగా తిరగలేకపోయారంటేనే నిరంకుశ-ఫాసిస్ట్ వ్యవస్థ త్రిపురలో ఎంతలా పాతుకుపోయిందో అంచనా వేయవచ్చు. 2021 సెప్టెంబరులో తన నియోజకవర్గంలో బ్లాక్ స్థాయిలో ప్రజా ప్రదర్శనలో పాల్గొనేందుకు ప్రతిపక్ష నేత మాణిక్ సర్కార్ పట్టుబట్టినపుడు బిజెపి గూండాలు పెద్ద ఎత్తున ప్రతిఘటించారు. రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యాలయంపై దారుణమైన రీతిలో దాడి కూడా జరిగింది. అణచివేత, బెదిరింపుల పాలన ద్వారా సిపిఎంను, వామపక్ష సంఘటనను ఐదేళ్ళ పాటు నిరంతరాయంగా నిర్వీర్యం చేసేందుకు, బలహీనపరిచేందుకు బిజెపి ప్రయత్నించింది. ఎన్నికలలో తాము పేలవమైన విజయం పొందడానికి ఇదొక ముఖ్యమైన కారణమని బిజెపి-ఆర్‌ఎస్‌ఎస్ కూటమికి బాగా తెలుసు. రెట్టించిన ఉత్సాహంతో తిరిగి వచ్చిన వామపక్షాలు ఎన్నికల ప్రచారంలో ధైర్యంగా పనిచేశాయి. వామపక్షాలు, ప్రతిపక్షంపై ఇప్పటికీ బిజెపి హింసాకాండ కొనసాగుతున్నదంటే అందుకు ఆ పార్టీలో నెలకొన్న భయాలు, అభద్రతా భావాలే కారణమని చెప్పవచ్చు. తమపై సాగుతున్న హింసాకాండ నుండి తప్పించుకోవడం, ప్రజలతో సంబంధాలను కొనసాగించడ మనే బృహత్తర కర్తవ్యాన్ని సిపిఎం, వామపక్ష సంఘటన చేపట్టాయి. ఈ ప్రయత్నంలో, వాటికి ప్రజాతంత్ర, ప్రగతిశీల, లౌకిక శక్తులన్నిటి మద్దతు, తోడ్పాటు కావాలి.

# రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం

భారతదేశం ఈనాడు ఆర్థిక సంక్షోభంలో వుంది. దీనికి కారణం ఆర్థిక వ్యవస్థ కుబేరుల మీద, కార్పోరేట్లమీద, బ్యాంక్ దోపిడీదారుల మీద ఆధారపడి వుండటమే. ఈ కార్పోరేట్ శక్తులు ఎక్కువగా భారతదేశాన్ని లూటీ చేసినవారే. ప్రపంచవ్యాప్తంగా 140 మంది రాజకీయవేత్తలు, అనేక బ్యాంకుల్లో దాచుకున్న నల్లధనం వివరాలు ప్రపంచాన్ని కుదిపివేస్తున్నాయి. రోజుకు ఒక్క రూపాయి కాగితం చూడలేని 300 కోట్ల మంది జనం ప్రపంచంలో వుంటే లక్షలాది కోట్ల రూపాయల వ్యక్తులు, సంస్థలు సంపాదంచి దాచుకోవడం ఎంత దారుణమైన విషయమో మన రాబోయే తరాలకు తెలియజెప్పాలి. నల్లధనం దాచుకునే ప్రాంతాలను ఒకసారి పరిశీలించగా దక్షిణ అమెరికాలో ఉరుగ్వే, ఉత్తర అమెరికాలో అమెరికా, డెలావెర్, బెర్ముడా, పశ్చిమాసియాలో బహ్రైన్, ఇజ్రాయెల్, లెబనాన్, ఆఫ్రికాలో జిబౌటీ, ఘనా, మారిషస్, సీషెల్స్, టాంగీర్, ఆసియాలో జపాన్, ఫిలిప్పీన్, సింగపూర్, థాయ్‌లాండ్, హాంకాంగ్, లబువాన్, మలేషియా, మాకావు, పలావు, ఓషియానాలో మార్షల్, ఐలాండ్స్, మైక్రోనేసియా, నౌరు, న్యూజిలాండ్, సిమూ, సయోవా, వనాటు, కుక్‌ఐలాండ్స్, గువామ్, మరియానస్, టహిటి, యూరప్‌లో ఆండోరా, సైప్రస్, లైచ్‌టెన్‌స్టెన్, లక్సెంబర్గ్, మాల్టా, స్విట్జర్లాండ్, జబ్లిన్, లండన్, గువెర్న్‌సీ, హెలిగోలాండ్, ఇస్లెఆఫ్‌మెన్, జెర్సీ, మధ్య అమెరికా, కరేబియన్ దీవులలో బహమాస్, బార్బడోస్, బెల్జీ, కోస్టారికా, డొమినికా, గ్రెనడా, పనామా, సెయింట్‌కిట్స్ అండ్‌నేవీస్, సెయింట్ లూయి, సెయింట్ విన్సెంట్ అండ్ ది గ్రెనాడినెస్, ఆంగ్విల్లా, అరుబా, బ్రిటీష్ వర్జిన్ ఐలాండ్స్, కేమెన్ ఐలాండ్స్, మోంట్ సెర్రాట్, నెదర్లాండ్ అంటిల్లెస్, పోర్టారికో, టర్క్స్ అండ్ కైకోస్. ఈ వివరాలు చూస్తే నల్లధనం అనేది ప్రపంచ వ్యాప్తంగా ఎంత ప్రవహిస్తుందో మనకి అర్థం అవుతుంది. నల్లధనాన్ని అన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయెా మనకి అర్థం అవుతుంది. ఇప్పుడు అదానీ గ్రూపులో ఎస్‌బిఐ, ఎల్‌ఐసీలతో బలవంతంగా పెట్టుబడులు పెట్టించి ప్రజల పొదుపు సొమ్మును ప్రమాదంలో పడేస్తున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ధ్వజమెత్తారు. ఇలా పెట్టుబడులు పెట్టాలని ఆ రెండు ప్రభుత్వరంగ సంస్థలను ఎవరు ఆదేశించారని ప్రశ్నించారు. "మిత్రకాల్-2' మీ సొమ్ము అదానీ పరం' సిరిసీలో భాగంగా రెండో వీడియోను బుధవారం రాహుల్ గాంధీ విడుదల చేశారు. 'అత్యంత రిస్క్ కంపెనీల జాబితాలో వున్న అదానీ గ్రూపులో ఎల్‌ఐసీ ఎందుకు పెట్టుబడులు పెడుతోంది. ఈ విషయం తేలితే కానీ దేశానికి ఎంత నష్టం కలిగిందో వెల్లడికాదు. మీరు కష్టపడి సంపాదించిన సొమ్మును పిల్లలు, కుటుంబ భవిష్యత్తు కోసం దాచుకుంటున్నారు. కానీ ఈ సొమ్మును ఎవరు అదానీ సంస్థల్లో పెట్టి రిస్క్ చేస్తున్నారు? ఎందుకు ఆ సంస్థను ఈ సొమ్ముతో రక్షించాలని చూస్తున్నారు? ఆ సంస్థ మంచిదైతే ప్రైవేటు కంపెనీలు అందులో ఎందుకు పెట్టుబడులు పెట్టడం లేదు? ఎల్‌ఐసీలో ప్రజల సొమ్ముకు ధోకా లేదని ప్రధాని ఎందుకు చెప్పలేకపోతున్నారు? ఈ ఏడాది జనవరి 24 నుంచి ఎల్‌ఐసీ నష్టపోయిన సొమ్ముపై ప్రధాని వాస్తవాలను వెల్లడించగలిగారా? అదానీ గ్రూపు చాలా కాలంగా మనీ లాండరింగ్, ఫోర్జరీ, సూట్‌కేస్ కంపెనీల ఆరోపణలను ఎదుర్కొంటోంది' అని రాహుల్ ప్రశ్నించారు. ఇకపోతే అదానీ గ్రూప్ తన షేర్ల ధరల్లో అవకతవకలకు పాల్పడినట్లుగా వస్తున్న ఆరోపణలపై దర్యాప్తు నిర్వహించి నిజానిజాల సంగతేంటో తేల్చాలని సుప్రీం కోర్టు గురువారం సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్‌బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ)ను ఆదేశించింది. సెబీ నిబంధనల్లో ఉల్లంఘనలు జరిగాయెా లేదో పరిశీలించాలని కోరింది. నివేదిక సమర్పణకు సెబీకి రెండు నెలల సమయాన్నిచ్చింది. మరోపక్క దేశీయ పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన సిఫారసులు కోరుతూ సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ మనోహర్ అభయ్ సప్రే నేతృత్వంలో ఆరుగురు సభ్యులు నిపుణుల కమిటీని కూడా సుప్రీంకోర్టు ఏర్పాటు చేసింది. దీనికి సెబీ చైర్‌పర్సన్ సహా కేంద్రప్రభుత్వం సహకరించాలని సూచించింది. కమిటీ తన నివేదికను సీల్డ్ కవర్‌లో సమర్పించేందుకు రెండు నెలలు గడువిచ్చింది. ఈ మేరకు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్, జస్టిస్ పి.ఎస్ నరసింహా, జస్టిస్ జె.బి.పార్ధీవాలతో కూడిన ధర్మాసనం ఆదేశాలిచ్చింది. పెట్టుబడిదారుల్లో చైతన్యాన్ని పెంచేందుకు తీసుకోవలసిన చర్యలపైనా కమిటీ సూచనలు చేయనుందని తెలిసింది. అదానీ గ్రూప్ లేదా ఇతర సంస్థల విషయంలో సెక్యూరిటీ మార్కెట్‌తో సంబంధం గల చట్టాల ఉల్లంఘన జరిగిందన్న ఆరోపణలను నిగ్గుతేల్చడంలో నియంత్రణ సంస్థ విఫలమైందా? లేదా? అన్న విషయాన్ని ఈ కమిటీ తేల్చనుంది. అందుకే అదానీ లాంటి వాళ్లు దోచుకోబట్టే దళిత బహుజన మైనార్టీలకు లోను అందడం లేదు. పేద ప్రజలు లోను కోసం వెళ్లితే బ్యాంకులు సహకరించక ప్రైవేటు వడ్డీదారుల దగ్గర అప్పులు తీసుకొని వడ్డీల ఊబిలో కూరుకుపోతున్నారు. యస్.సి., యస్.టి., బి.సి.లకు లోన్లు ఇవ్వకపోవడానికి కారణం ఈ బ్యాంకు దోపిడిదారులే. పేదప్రజలు బ్యాంకుల్లో తమకి లోను ఎందుకు రాదో తెలియక అయోమాయంలో ఉన్నారు. భారతదేశంలో మరో పక్క దేశ సంపద పెరుగుతున్నట్లు పెద్ద ఎత్తున్న ప్రచారం జరగుతుంది. పెరుగుతున్నది ఎవరి సంపద అంటే ఇన్ఫోసిస్, టి.సి.ఎస్., రిలయన్స్, హెచ్.డి.ఎఫ్.సి., ఐ.సి.ఐ.సి.ఐ., ఎల్ అండ్ టి., టాటా, సీరం ఇనిస్టిట్యూట్, బయో కార్డ్, మారుతి, బజాజ్, హీరో, టీ.వి.ఎస్. ఇలా కార్పోరేట్‌ల సంపద పెరగుతుంది. కానీ మధ్యతరగతి వాళ్లు, పేదవాళ్లు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ముఖ్యంగా ఒక విధవరాలు తన బిడ్డను చదివించుకోవడానికి క్వారీలో వేళ్లు తెగిపోయేలా పని చేస్తుంది. వ్యభిచార కేంద్రాల్లో స్త్రీల జీవన గాథలు వింటే వారు చనిపోయిన తర్వాత శవాలను విసిరివేస్తున్నారు. భారతదేశంలో ఒక పక్క సంపద పెరుగుతుంది. మరోపక్క అభాగ్యుల అర్తనాదాలు వినిపిస్తున్నాయి. భారతదేశంలోని సమాజ వనరులన్నీ కంపెనీలోకి ధారాదత్తం అవుతున్నాయి. నిజానికి ఈ రోజున భారతదేశ నైతిక ఆర్థిక పతనం ప్రపంచం మొత్తానికి తెలిసింది. భారతదేశ షేర్ మార్కెట్లో మొత్తం రిటైల్ ఇన్వెస్టర్స్ సంఖ్య ఎనిమిది కోట్ల పైగానే ఉంది. ఈ మొత్తం ఎనిమిది కోట్ల రిటైల్ ఇన్వెస్టర్లలో షేర్లు పెట్టినవారి సంఖ్య కూడా ఉంది. బి.జె.పి. పరిపాలించిన ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో ఆదానీ, అంబానీ ఆకాశమంత ఎలా ఎదిగారు అని మనం పరిశీలిస్తే బి.జె.పి. అండతోనే వీరు ఎదిగారని మనకు అర్థం అవుతుంది. మరోపక్క పేద ప్రజలకు ఒక్క ఐదు సెంట్లు నివాస స్థలం ఇవ్వలేని పరిస్థితిలో భారతదేశం ఉంది. 40 కోట్ల మందికి ఇళ్ల స్థలం లేదు. మరోపక్క పేద ప్రజలు గ్యాస్ కొనలేని పరిస్థితుల్లోకి చేరుతున్నారు. ప్రతినెలా గ్యాస్ బండ రేట్లు పెంచడం ఆశ్చర్యం. దాంతో మనం కేస్ స్టడీగా గుంటూరు జిల్లాను తీసుకుంటే ఉమ్మడి గుంటూరు జిల్లాలో మొత్తం 14 లక్షల వంట గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. ఈ మూడు జిల్లాల ప్రజలపై 8.25 కోట్లు భారం పెరుగుతుంది. కాగా జిల్లాలో ప్రతిరోజు 20 వేల గ్యాస్ కనెక్షన్లు వినియోగం జరుగుతుంది. అంటే ప్రతిరోజు 10 లక్షల భారం పెరుగుతుంది. ఈ పరిస్థితుల్లో వంట గ్యాస్ వినియోగదారుల యొక్క వ్యధలు కూడా పెరుగుతున్నాయి. మరోప్రక్క ఉపాధి హామీ పథకాల్లో పనిచేస్తున్న వారికి రోజుకు 300 లోపు కూలి ఇస్తున్నారు. అంటే కనీసం తిండికి బట్టకి కరువై పిల్లల్ని చదివించుకోలేక నివాసాలు లేక ఎండకి ఎండిపోతూ వానకి తడిసిపోతున్న వారి సంఖ్య దేశంలో 50% పైగా పెరుగుతుంది. ఈ దశలో ఒకపక్క భోగభాగ్యాలతో విరాజిల్లే ప్రజలు, మరో పక్క పేదలకు ఊబిలో ఊపిరి ఆడని ప్రజలు కులవర్గ వైరుధ్య భారతంగా మన భారతదేశం విలవిలలాడుతుంది. ఈ దశలో బి.జె.పి.కి ప్రత్యామ్నాయంగా ఉన్న ఆయా రాష్ట్రాల పార్టీలు గానీ పేద ప్రజలకు భూమి పంపకం విషయంలోనూ, కుటీర పరిశ్రమల రూపకల్పనలో ఉపాధి భద్రత కల్పించే విషయంలోనూ, ప్రతి కుటుంబానికి ఇల్లు నిర్మించి, ప్రతి యువకులకు ఉద్యోగ భద్రత కల్పించే విషయంలోనూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ యొక్క రాజ్యాంగ స్ఫూర్తితో పీడిస్తున్నాయి. మూర్ఖత్వం పెరుగుతుంది. మతోన్మాదం విజృంభిస్తుంది. రాహుల్‌గాంధీ భారతదేశ ప్రజాస్వామ్యంపై వేటుపడుతుంది అని యూనివర్సిటీ ఆఫ్ కేం బ్రిడ్జిలో ఉపన్యసిస్తున్నాడు. దళితులు, మైనార్టీలు వేటాడబడుతున్నారని చెబుతున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ ఎజెండాలో దళిత ఉద్ధరణ, పునరుజ్జీవనం కోసం ప్రత్యేకమైన ప్రకటన ఏమి చేయలేకపోయింది. కాంగ్రెస్ అస్పృశ్యత నివారణ పట్ల ఇప్పటికైనా ఎజెండాను ప్రకటించకపోవడం వల్లే వారు బి.జె.పి.కి సవాల్ విసరలేకపోతున్నారు. మరో ప్రక్క అణచివేత జరుగుతుంది. స్త్రీలపై అత్యాచారాలు జరుగుతున్నాయి. గంజాయి, మత్తుమందులు విజృంభిస్తున్నాయి. రాజకీయ పార్టీల ప్రత్యక్ష దాడులు, అంతర్గత దాడులు పెరుగుతున్నాయి. హింస మరింతగా విజృంభిస్తుంది. ప్రత్యర్థుల్ని నడిరోడ్డు మీదే వేట కొడవళ్లతో చంపుతున్నారు. రాజ్యాంగం మీద రాజకీయ నాయకులకు గౌరవం ఎప్పుడు పోయిందో ప్రజలకు భయం అప్పుడే పోయింది. కార్పోరేట్ విద్యతో పిల్లల మెడలపై వత్తిడి పెరుగుతుంది. పిల్లల గొంతు పిసుకుతుంది. విద్యా వ్యాపారీకృతమైంది. విద్యలో జ్ఞానం, విద్యలో నాగరికత, విద్యలో నైతికత తగ్గింది. విద్య అనే మహోన్నత సోపానం కూలిపోతుంది. ప్రపంచ మానవుడిని గురించి కులం ఊబిలోకి దించుతున్నారు. అమెరికన్లలో కూడా కుల వివక్షను అగ్రకులాల వారు విస్తరింపజేశారు. కులాంతర వివాహాలు చేసుకున్న వారిని క్యాస్ట్ భావన వల్ల చంపుతున్నారు. మానసిక వ్యాధులు పెరుగుతున్నాయి. సమాజంలో సామాజికత తగ్గుతుంది. వైయక్తిక జీవన సంక్షోభం విజృంభిస్తుంది. ఈ దశలో ప్రజాస్వామ్యవాదులు, లౌకికవాదులు, సామ్యవాదులు, యువత, స్త్రీలు రాజ్యాంగ స్ఫూర్తితో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, రామ్ మనోహర్ లోహియా, పెరియార్ రామస్వామి నాయకర్ ఆలోచనలతో సామాజిక ఆర్థిక రాజకీయ విప్లవానికి పూనుకోవాలి. మెజార్టీ ప్రజలు పాలించినప్పుడే సమ సమాజం ఆవిర్భవిస్తుంది. బహుజన రాజ్యాధికారం కోసం సన్నద్ధమవుదాం.



డాక్టర్. కత్తి పద్మారావు
దళిత ఉద్యమ నేత
9849741695

# మానవజాతి చరిత్రను మలుపు తిప్పిన మహావ్యక్తి

కాలంతో నడిచేవారు కొందరుంటే కాలాన్ని నడిపించేవారు చాలా అరుదుగా వుంటారు. అటువంటి అరుదైన మహోన్నత వ్యక్తి కారల్ మార్క్స్. ఇరవయ్యో శతాబ్దిని ఆయన ప్రభావిం చేసినంతగా ఇంకెవరూ ప్రభావితం చేయలేద నడంలో ఎంత మాత్రం అతిశయోక్తి కాదు. ఆయన మరణించి 140 ఏళ్ళు గడిచినా ఇంకా ప్రభావితం చేస్తూనే వున్నాడు. ఆయన చూపిన మార్గంలో కోటాను కోట్ల మంది ప్రజలు పయనిస్తూనే వున్నారు. అప్పటి వరకు వెనుకబడిన ఐరోపా ఖండంలో ఫ్యూడలిజానికి వ్యతిరేకంగా సాగిన పోరాటాలు కొత్త సమాజ నిర్మాణానికి బాటలువేశాయి. పెట్టుబడిదారీ సమాజంలో పెట్టుబడిదారుడితోపాటు కార్మికవర్గం పుట్టుకొచ్చింది. భూస్వామ్య యుగంలోని అర్ధబానిస జీవితానికి విముక్తి లభిస్తుందని అనుకున్న ఆధునిక మానవుడికి "లాభం" రూపంలో కొత్తరకం దోపిడీకి తెరలేచింది. ఈ దోపిడీకి వ్యతిరేకంగా కార్మికవర్గం పిడికిలెత్తి పోరాడింది. పనిగంటల తగ్గింపు, జీవించటానికి సరిపడా వేతనం, మెరుగైన పనిపరిస్థితులు, ప్రజాస్వామిక హక్కుల కోసం కార్మిక సంఘాలు పెట్టుబడిదారీ, భూస్వామ్య ప్రభుత్వాలపై తిరుగుబాటు చేశాయి. 1818 మే 5న జర్మనీ లోని "ట్రయర్" నగరంలో కారల్‌మార్క్స్ జన్మించాడు. 17 ఏళ్ళ వయసులో స్కూలు చదువు ముగించిన మార్క్స్ గురించి ప్రోగ్రెస్ రిపోర్టులో ఇలా వుంది. "అతడు చాలా తెలివిగల విద్యార్థి. ప్రాచీన సాహిత్యంలోనూ, జర్మన్ భాషలోనూ, చరిత్ర పాఠాల్లోనూ అత్యంత ప్రతిభ కనబరిచాడు. గణితంలో అమోఘమైన ప్రజ్ఞ చూపాడు." వృత్తి ఎంపికలో యువకుని భావాలు అనే తొలి వ్యాసంలోనే మార్క్స్ "అత్యధిక ప్రజలకు అమిత సంతోషం కలిగించేవాడే నిజమైన అదృష్టవంతుడు" అన్నాడు. ఆ విధంగానే తన జీవిత సర్వస్వాన్ని పీడిత పజల విముక్తి కోసం అంకితం చేశాడు. ఆనాటి యూరప్ ఖండం లోని విప్లవ భావాలను వంటబట్టించుకొని జర్మన్ తత్వవేత్త హెగెల్ శిష్యుడిగా మారాడు. రాబర్ట్ ఓవెన్, సెయింట్ సైమన్ రచనల అధ్యయనంతో సోషలిస్టు భావాలతో ముందడుగు వేశాడు. 1842లో ఎంగెల్సుతో పరిచయం ఏర్పడింది. 1843లో తను ప్రేమించిన జెన్నీ వెస్ట్‌ఫాలెన్‌ను వివాహమాడాడు. కార్మిక వర్గం కోసం నూతన పత్రికను నెలకొల్పేందుకు ఫ్రాన్స్ రాజధాని పారిస్ చేరారు. ఫ్రాన్స్ విప్లవం కార్మిక వర్గానికి ద్రోహం చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ "వ్యక్తిగత ఆస్తిపై ఆధారపడిన వ్యవస్థ కార్మికుల శ్రమను దోచుకునే స్వేచ్ఛను మాత్రం పెట్టుబడిదారులకిచ్చింది" అని విశ్లేషించాడు. 1846లో "జర్మన్ భావజాలం" అనే గ్రంథం ద్వారా నూతన సిద్ధాంతమైన "గతితార్కిక భౌతికవాద" సూత్రాలను ప్రతిపాదించాడు. ప్రవాసుల లీగుతో ప్రారంభించి అంతర్జాతీయ కమ్యూనిస్టు సంఘం వరకు అనేక కార్మికవర్గ సంఘటిత సంస్థలను నిర్మించే దానిలో మార్క్స్ ప్రధాన పాత్ర నిర్వహించాడు. ఆయా కాలాల్లో నిర్మించబడిన పోరాటాలన్నింటికీ మార్క్స్ మార్గదర్శిగా నిలిచాడు. చారిత్రక భౌతికవాదం, వర్గపోరాటం, సోషలిస్టు విప్లవాల గురించి వివరణ ఇస్తూ అంతిమంగా "ప్రపంచ కార్మికులారా ఏకం కండు, పోయేదేమీ లేదు బానిస సంకెళ్ళు తప్ప" అనే పిలుపుతో ముగించిన కమ్యూనిస్టు ప్రణాళిక ప్రపంచ ప్రఖ్యాతి గాంచింది. కార్మిక వర్గానికి వెలుగుబాట చూపింది. యూరప్‌లో జరిగిన అన్ని విప్లవాల్లో పాల్గొనడం ద్వారా వచ్చిన అనుభవం నుండి మార్క్స్, కార్మిక వర్గానికి బలమైన కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం జరగాలని పిలుపునిచ్చాడు. జర్మనీలో పుట్టినా యూరప్ లోని అనేక దేశాల నుండి బహిష్కరణకు గురై చివరకు 1849 నుండి లండన్‌లో ప్రవాసిగా జీవితం గడిపాడు. చివరికి 1883 మార్చి 14న శాశ్వతంగా అక్కడే కన్నుమూశాడు. ఆయన సమాధి దగ్గర ఎంగెల్స్ చేసిన ప్రసంగం ఇలా వుంది. "మార్క్స్ తన కాలంలో అందరి కంటె ఎక్కువగా ద్వేషించబడిన, నిందించబడిన వ్యక్తి. ప్రభుత్వాలు నియంతృత్వం, ప్రజాస్వామికం ఏ పేర్లతో వున్నా తమ భూభాగాల నుండి ఆయన్ని బహిష్కరించాయి. బూర్జువాలు, మితవాదులు, అతివాదులు ఆయన మీద నిందలు గుప్పించడానికి పోటీపడ్డారు.

## మొండివాగు గ్రామంలో విషాద ఛాయలు



చేవెళ్ల మర్చి 15,(ప్రజాపాలన):చేవెళ్ల మండలం మొండి వాగు గ్రామానికి చెందిన హనీఫ్ నిన్న పరిగి మండలం రంగాపూర్ గేటు సమీపంలో కారును లారీ ఢీకొనడంతో అక్కడికి అక్కడే మరణించిన హనీఫ్ కు ఈరోజు అతని భౌతిక గాయానికి భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా కే రామస్వామి మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా భారత కమ్యూనిస్టు పార్టీలో క్రియాశీలకంగా, గ్రామ కార్యదర్శిగా పనిచేసిన అనీఫ్ కారు ప్రమాదంలో మరణించడం భారత కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు అతని కుటుంబ సభ్యులను ఓదారుస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు అదేవిధంగా మరణించిన అనీఫ్ కుటుంబానికి ప్రభుత్వం 10 లక్షల ఎక్స్ గ్రేసియో ఇచ్చి కుటుంబానికి జీవనోపాధి కల్పించాలని ఆక్సిడెంట్ చేసిన లారీ యజమాని 15 లక్షలు కుటుంబానికి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి జహంగీర్ సిపిఐ మండల కార్యదర్శి ఎం సత్తిరెడ్డి మండల కార్యదర్శి మల్లేష్ ఏఐటీయూసీ మండల ప్రధాన కార్యదర్శి శివయ్య తదితరులు పాల్గొన్నారు

## ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్లు మార్చి మాసాంతం వరకు పూర్తి చేయాలి

**వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ**



వికారాబాద్ బ్యూరో 15 మార్చి ప్రజాపాలన : ఎన్.ఆర్.ఇ.జి.ఎన్ నిధులతో గ్రామాలలో చేపట్టిన సీసీ రోడ్ల పనులన్నింటినీ మార్చి మాసాంతం వరకు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నుండి పంచాయతీరాజ్ ఇఇ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి సిసి రోడ్ల నిర్మాణ పనులపై పంచాయతీరాజ్ ఏఇ లు, డిఇ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో మంజూరైన సీసీ రోడ్ల పనులను వేగవంతం చేసి మార్చి మాసాంతం వరకు పూర్తి చేయాలన్నారు. ఇప్పటి వరకు మంజూరైనవి ప్రారంభం కాని పనులను కూడా వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని ఆదేశించారు. చేపట్టిన పనులకు సంబంధించి చెల్లింపుల కోసం ఈ మాసం 20 లోపు వెంటనే ఎఫ్ టి ఓ లను ఆన్ లైన్ లో అప్లోడ్ చేయాలని సూచించారు.

## ఘనంగా ఊర పోచమ్మ బ్రహ్మోత్సవాలు



మేడిపల్లి, మార్చి15 (ప్రజాపాలన ప్రతినిధి): హబ్సిగూడ డివిజన్ గోకులే నగర్ కాలనీలో నెలకొన్న ఊరా పోచమ్మ దేవాలయంలో 14వ బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. మూడు రోజులు నిర్వహించే బ్రహ్మోత్సవాల్లో మొదటి రోజు చండీ హోమం, రెండో రోజు ధన్వంతరి హోమం, చివరి రోజు లక్ష్మీ హోమం మరియు సాయంత్రం పల్లకి సేవ మరియు కుంకుమార్చన, పుష్పార్చన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ బ్రహ్మోత్సవాల్లో ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ పాల్గొని పూర్ణాహుతి కార్యక్రమం తర్వాత అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని తీర్థప్రసాదాలు తీసుకున్నారు. ఈ బ్రహ్మోత్సవాలు ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ చైర్మన్ కక్కిరేణి హరీష్ మరియు ఆలయ సభ్యులు పూజారులు ఘనంగా నిర్వహిస్తున్నారు. భక్తులు బ్రహ్మోత్సవాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకొని భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన కాన్సిరాం జయంతి: డాక్టర్ పిడమర్తి రవి



వికారాబాద్ బ్యూరో 15 మార్చి ప్రజాపాలన : కాన్సిరాం ఆశయాలను నెరవేర్చుటకు యువత కృషి చేయాలని డాక్టర్ పిడమర్తి రవి బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో కాన్సీరామ్ 87 జయంతి ఉత్సవాలను ఉస్మానియా యూనివర్సిటీలో ఘనంగా నిర్వహించామని స్పష్టం చేశారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేశారని స్మరించారు. ఆర్థికంగా రాజకీయంగా విద్య వైద్య పరంగా దళితులు అభివృద్ధి సాధించినప్పుడే సమాన స్థాయికి చేరుకోగలరని తెలిపారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు శాసనాలు చేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా మాదిగ జేఏసీ అధ్యక్షులు ఈదన్నోళ్ల రాజు, నాయకులు గోవర్ధన్, శ్యాంసుందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




ఇబ్రహీంపట్నం మార్చి తేదీ 15 ప్రజాపాలన ప్రతినిధి: రాచకొండ కమిషనరేట్ మరియు రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలోని గురునానక్ విద్యా సంస్థలలో సైబర్ నేరాల అవగాహన కార్యక్రమం మంగళవారం నాడు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియాలో అపరిచితుల వ్యక్తులతో జాగ్రత్తగా వ్యవహరించాలని రాచకొండ కమిషనర్ డి.ఎస్ చౌహాన్ ఐపీఎస్ యువతకు సూచించారు. నేటి ఆధునిక సాంకేతిక యుగంలో వివిధ రకాల అవసరాలకు ఎన్నో రకాల సాంకేతిక పరికరాలు ఉపయోగించడం జరుగుతోందని, వాటి వల్ల పలు రకాల మార్గాలలో జరిగే నేరాల వల్ల ఎంతో మంది బాధితులు నష్టపోతున్నారని కమిషనర్ తెలిపారు. డెబిట్ కార్డులు, క్రెడిట్ కార్డుల వివరాలను సురక్షితంగా ఉంచుకోవాలని, సరైన సైబర్ సెక్యూరిటీ లేని ప్రదేశాల్లో అటువంటి కార్డులు వీలైనంత వరకు ఉపయోగించకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. లాటరీలో డబ్బు గెలుచుకున్నారని వచ్చే మోసపూరిత, ఫోన్ కాల్స్ మరియు మెసేజ్ ల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వీలైనంత వరకు సురక్షితం కాని పబ్లిక్ వైఫైలను ఉపయోగించి ఎటువంటి డిజిటల్ చెల్లింపులూ చేయకూడదని సూచించారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో యువత అజాగ్రత్తగా ఉండడం వల్ల, సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి మోసపోతున్నారని తెలిపారు. అపరిచితులతో సోషల్ మీడియా స్నేహాలకు దూరంగా ఉండాలని, తమ వ్యక్తిగత వివరాలను, ఫోటోలను సోషల్ మీడియా అకౌంట్లలో పోస్టు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని యువతకు సూచించారు. అంతర్జాలంలో ఎటువంటి వేధింపులు ఎదురైనా తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని, పోలిసులు తగిన న్యాయం చేస్తారని తెలిపారు. అవసరమైన పక్షంలో పోలీసులు బాధితుల వివరాలు గోప్యంగా ఉంచుతారని తెలిపారు. సైబర్ క్రైమ్ పోలీస్ టోల్ ఫ్రీ నంబర్ 1930 ను సంప్రదించడం ద్వారా సైబర్ నేరాల మీద ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ అనురాధ ఐపీఎస్ సైబర్ క్రైమ్స్, డీసీపీ రోడ్ సేఫ్టీ శ్రీ బాల దేవి, డీసీపీ మహేశ్వరం శ్రీనివాస్, ఏసిపి ఉమా మహేశ్వర రావు, ఏసిపి వెంకటేశం, ఎండ్ నౌ ఫౌండేషన్ స్థాపకుడు అనిల్ రాచమల్ల, గగన్ దీప్ కోహ్లి చీఫ్ కోఆర్డినేటర్, సావిత్రి, సిఐ రామకృష్ణ, ఎస్సై మారయ్య, ఎస్సై శేఖర్, ఎస్సై రామకృష్ణారెడ్డి,అధికారులు గురు నానక్ఇన్స్టిట్యూట్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోటపల్లి ప్రాజెక్టు కింద పూర్తిస్థాయిలో ఆయకట్టుకు నీరు అందించాలి

**రెండు నెలల్లో పనులు పూర్తి కావాలి**
**నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవు**
**వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**



వికారాబాద్ బ్యూరో 15 మార్చి ప్రజాపాలన : కోట్ పల్లి ప్రాజెక్టు ద్వారా 9200 ఎకరాల ఆయకట్టుకు నీరు అందించే విధంగా పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు.

బుధవారం నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ విభాగాల అధికారులు, ఎంపీడీవోలు, సంబంధిత శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ కోట్ పల్లి ప్రాజెక్టును సందర్శించారు. కోట్ పల్లి ప్రాజెక్ట్ కుడి, ఎడమల కాల్వల ద్వారా సమృద్ధిగా ఆయకట్టుకు నీరందించేందుకు గాను కాల్వల మరమ్మత్తు పనులను చేపట్టాలని అధికారులకు సూచించారు. ధారూర్ మండలంలోని నాలుగు గ్రామపంచాయతీల పరిధిలో 1100 ఎకరాలకు, పెద్దముల్ మండలంలోని 13 గ్రామ పంచాయతీలకు గాను 8100 ఎకరాలకు గాను పూర్తిస్థాయిలో ఆయకట్టుకు నీరు అందించకుండా ప్రస్తుతం 50 శాతం మాత్రమే వ్యవసాయానికి నీరు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలుపుతూ... పూర్తిస్థాయిలో వ్యవసాయనికి నీరు అందించేలా ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఏప్రిల్, మే రెండు నెలలు జాతీయ ఉపాధి హామీ పథకం కింద కూలీల సంఖ్యను పెంచుతూ పనులను వేగవంతం చేసి రెండు నెలల్లో పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆయకట్టు కింద సాగు చేస్తున్న రైతులకు నీరంందించే దిశగా జిల్లా యంత్రాంగం పూర్తి సహకారాన్ని అందిస్తుందని కలెక్టర్ హామీ ఇచ్చారు. నిర్దేశించిన సమయంలోపు పనులు పూర్తికానట్లయితే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. గ్రామాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, రైతు సమితి, గ్రామ పెద్దలతో గ్రామసభలు నిర్వహించి ప్రాధాన్యత క్రమంలో పనులను గుర్తించి అంచనాలను రూపొందించి పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఏప్రిల్ మాసం నుండి యంత్రాలను ఉపయోగించకుండా ఉపాధి హామీ కూలీలతో పనులు మొదలు పెట్టాలని కలెక్టర్ తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద రోడ్ల ఏర్పాటుకు అవసరాల మేరకు గ్రామపంచాయతీల ట్రాక్టర్లను వినియోగించుకోవాలని సూచించారు. ఆయకట్టు కింద వ్యవసాయం చేసుకుంటున్న రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం సరిగ్గా లేదని కలెక్టర్ ను అభ్యర్థించగా దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యను పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. కలెక్టర్ పర్యటనలో నీటిపారుదలశాఖ ఇఇ సుందర్ నాయక్, దారూర్, పెద్దేముల్ ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఏపీవోలు, నీటిపారుదల శాఖ డిఇ, ఏఇ లు పాల్గొన్నారు.

## చలో రాజభవన్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి



మేడిపల్లి, మార్చి15 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉప్పల్ నియోజకవర్గం నుండి భారీ ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో చలో రాజభవన్ ముట్టడి కార్యక్రమాన్ని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మారెడ్డి ప్రారంభించారు. గాంధీభవన్ నుండి మొదలైన యాత్ర రాగిడి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో చలో రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమాన్నికి భారీ ఎత్తున నాయకులు కార్యకర్తలతో తరలివెల్లగా ఖైరతాబాద్ చౌరస్తా వద్ద పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై నిరసన వ్యక్తం చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ మన కష్టాన్ని అంబానీ, అధానిలకు కట్టబెడుతున్న కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాటం చేయాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ విధి విధానాలను ఎండగడుతూ పెంచిన గ్యాస్ ధరలను పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలని ఆయన హెచ్చరించారు. నిరసన వ్యక్తం చేస్తున్నా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డిని పోలీసుల అరెస్ట్ చేసి గోషామహల్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాసరి కృష్ణ, సుధాకర్ శెట్టి, హౌసింగ్ బోర్డ్ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ పొలిపాక అంజయ్య, సంజయ్ జైన్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మైనారిటీస్ చైర్మన్ అబ్దుల్ రషీద్ (ఆశు), మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ గణేష్ నాయక్, హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కిషన్ నాయక్, రమేష్ నాయక్, ఎయిమ్స్ చైర్మన్ షబ్బీర్ అలీ, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంజరి సంతోష్ భాను గౌడ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ సాయిబాబా, మురళి ముదిరాజ్, శ్యాం కుమార్, ఎండి రిజ్వాన్, సేవాదళ్ నాయకులు ఫసియుద్దీన్, నవీన్ రెడ్డి, శాంసన్, ఉప్పల్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ నరేష్, ఉప్పల్ ఏ బ్లాక్ మైనార్టీస్ చైర్మన్ జాంగిర్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ రియాజ్, ఉప్పల్ నియోజకవర్గం మైనార్టీస్ వైస్ చైర్మన్ జహీరుద్దీన్, సాయి గౌడ్, శ్రవణ్ కుమార్, రాకేష్, సాయి రెడ్డి, యూసుఫ్, జగన్, వినూ, పవన్, వినయ్, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాన్యశ్రీ కాన్సిరాం 89వ జయంతి



శంకర్పల్లి: ప్రజా పాలన: మన్యశ్రీ కాన్సిరాం జయంతి సందర్భంగా శంకర్పల్లి మండలంలో ని అంబేద్కర్ విగ్రహం వద్ద మాన్యశ్రీ కాన్సిరాం చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా జయంతి కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు చనగల నరసింహులు. మందుమూల లక్ష్మయ్య. బహుజన సమాజ్ పార్టీ సింగపల్లి మండల అధ్యక్షులు ఆశల నాగేష్. మండల అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ ఉపాధ్యక్షులు బండారి బాలకిషన్. ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి కాడిగల ప్రవీణ్ కుమార్. ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఆర్సి గల గండయ్య. ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎంబీఏ కోఆర్డినేటర్ రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సాకలి మల్లేశం. కోడి లింగమయ్య. టీచర్ లక్ష్మయ్య. జై నర్సింలు. రాములు. తదితరులు పాల్గొన్నారు

## భట్టి చొరవతో ఎర్రుపాలెం మండలం కట్టలేరు నదికి సాగర్ జలాలు



ఎర్రుపాలెం మార్చి 15 ప్రజాపాలన ప్రతినిధి ఎర్రుపాలెంమండలం పరిధిలో ఉదయం స్థానిక శాసన సభ్యులు భట్టి విక్రమార్క మల్లు ఆదేశాలతో కోంద్రుపాడు ఎస్కేప్ నుండి సాగర్ జలాలు కట్లేరు నదికి విడుదల చేసినారు.నీటి విడుదల చేయించుట కొరకు ఈరోజు కొండ్రుపాడు ఎస్కేప్ వద్దకు ఎర్రుపాలెం మండలం నుండి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు అనుమోలు వెంకట కృష్ణారావు లు వెళ్లి నీటి విడుదల చేయించినారు వీరి వెంట రైతులు దారా శేషగిరరావు,పాశం రవి, లక్కిరెడ్డీ కృష్ణారెడ్డి,పాశం పుల్లయ్య ఉన్నారు.

## జర్నలిస్టును పరామర్శించిన (ఐజేయు) నాయకులు

**జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్**



ఆసిఫాబాద్ జిల్లా మార్చి 15 (ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లా కేంద్రంలోని వార్త విలేకరి శ్రీధర్ తండ్రి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా బుధవారం పట్టణంలోని సాయిని వాడ లో గల ఆయన నివాసంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం (టీయూడబ్ల్యూజే – ఐజేయు )జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ సంఘం నాయకులుతో కలిసి ఆయనను పరామర్శించారు. అదేవిధంగా ఆంధ్రప్రభ విలేకరి రాధాకృష్ణ చారి తమ్ముడు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడంతో సందీప్ నగర్ లోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. అంతకముందు టీయూడబ్ల్యూజే –ఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్ తల్లి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా బుధవారం రెబ్బెన మండలంలోని గోలేటి టౌన్షిప్ లో గల ఆయన నివాసంలో ఆయనను టీయూడబ్ల్యూజే – ఐజేయు జిల్లా నాయకులు పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే – ఐజేయు నాయకులు ప్రకాష్ గౌడ్, దేవునూరి రమేష్ ,సురేష్ చారి, మేకల శ్రీనివాస్, మిలిన్ కుమార్, సిద్దూ, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా పొదుపు సంఘం 24వ వార్షిక మహాసభ



శంకరపట్నం మార్చి15 ప్రజాపాలన విలేఖరి:శంకరపట్నం మండల కేంద్రం కేశవపట్నం గ్రామంలో బుధవారం అధ్యక్షురాలు గోదరి ఉమ ఆధ్వర్యంలో శ్రీ కేశవ మహిళా పొదుపు సంఘం 24వ వార్షిక మహాసభ నిర్వహించారు. ఈ మహాసభ కి ముఖ్యఅతిథిగా మండల మహిళా సంఘాల పొదుపు సమితి అధ్యక్షురాలు బక్కి సునీత హాజరై మాట్లాడుతూ.. గ్రామంలోని మహిళలందరూ ఈ పొదుపు సంఘాలలో సభ్యులుగా చేరి వారి యొక్క ఆర్థిక అవసరాలను తీర్చుకోవాలని, నేటి సమాజంలో స్త్రీలందరికీ ఆర్థిక అక్షరాస్యత అవగాహన అవసరమని, మహిళలకు పొదుపు వారి కుటుంబానికి ఆర్థిక బాటగా ఉంటుందని సభ్యులకు తెలియజేశారు. అనంతరం ఈ మహాసభలో పొదుపు సంఘం గణకురాలు న్యాలం సునీత వార్షిక ఆదాయ, వ్యయాలు, పొదుపుల నివేదికను సభ్యులకు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో పొదుపు సంఘం పాలకవర్గ సభ్యులు, సభ్యులు పాల్గొన్నారు.

## ఎంపీ నామ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన ఎంపీపీ జల్లిపల్లి



అశ్వారావుపేట ప్రజాపాలన (ప్రతి నిధి) అశ్వారావుపేట లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఈ రోజు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంపీ నామ నాగేశ్వర రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన అశ్వారావుపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ జల్లిపల్లిశ్రీరామమూర్తి మరియు మండల నాయకులు. ఈ సందర్భంగా ఎంపీపీ గారు మాట్లాడుతూ మన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎవరికి ఎటువంటి సమస్య ఉందని తెలియజేసిన స్పందించే వ్యక్తి నామ నాగేశ్వరరావు గారని, వారి జన్మదిన వేడుకలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేస్తూ మండల నాయకులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు వైస్ ఎంపీపీ చిట్టూరి ఫణీంద్ర, బి ఆర్ ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బండారు శ్రీనివాస రావు, సర్పంచ్ నారం రాజశేఖర్, పేరాయిగూడెం పార్టీ ప్రెసిడెంట్ చిప్పనపల్లి బజరయ్య,టెలికాం అడ్వైజర్ బీర్రం వేంకటేశ్వర రావు,మండల నాయకులు మందపాటి మోహన్ రెడ్డి, తాడేపల్లి రవి, యుఎస్ ప్రకాష్, నార్లపాటి రాములు, జుజ్జూరపు రాంబాబు, తాళం సూరి, కలపాల శ్రీనివాస రావు, శెట్టిపల్లి రఘురామ్,గంధం వేంకటేశ్వర రావు, సుదర్శన్, యువజన విభాగం అధ్యక్షుడు మోటూరి మోహన్, యూత్ దేరంగుల శ్రీను, సొమాని రమేష్,చంటిబాబు,తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రుపాలెం బిఆర్ఎస్ పార్టీ ఆఫీసు నందు ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరావు జన్మదిన వేడుకలు



ఎర్రుపాలెం 15 ప్రజాపాలన ప్రతినిధి ఖమ్మం పార్లమెంటు సభ్యులు లోక్ సభ పక్ష నేత నామ నాగేశ్వరరావు జన్మదినోత్సవం సందర్భంగా స్థానిక బి ఆర్ఎస్ ఆఫీస్ నందు కేక్ కట్ చేసి జననేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు బుధవారం మండల అధ్యక్షులు పంబి.సాంబశివరావుఆధ్వర్యంలో జన్మ దిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు అనంతరం కరుణ వృద్ధాశ్రమం నందు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం జరిపారు ఈ కార్యక్రమంలో మండల వైసీపీ సురవనేని కోటేశ్వరావు సాంబశివరావు శ్రీనివాస్ రెడ్డి రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ వేమిరెడ్డి బాల రాఘవరెడ్డి ఎర్రు పాలెం సర్పంచ్ మొగిలి అప్పారావు ఎంపీటీసీ షేక్ మస్తాన్వలి ఎంపిటిసి సంక్రాంతి కృష్ణారావు మహిళా మండలి సభ్యురాలు పులి శిరీష టౌన్ పార్టీ అధ్యక్షులు చెన్నం రాము గారు మండల కమిటీ సభ్యులు దేవరకొండ రవి తదితరు నాయకులు మహిళలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రం పరిశీలన

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి**



వికారాబాద్ బ్యూరో 15 మార్చి ప్రజాపాలన : ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం జరుగుతున్న సందర్భంగా వికారాబాద్ పట్టణ కేంద్రంలోని సంఘం లక్ష్మి బాయి గురుకుల పాఠశాలలోని పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి సందర్శించారు. పరీక్ష కేంద్రాల్లో త్రాగునీరు ఇతర సదుపాయాలపై అదకారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. హాల్ టికెట్లు పొందడానికి ఏమైనా ఇబ్బందులు జరిగాయా అదేవిధంగా రవాణా సౌకర్యం ఎలా ఉందని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పై కలెక్టర్ ఆరా తీశారు. పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ తో పాటు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శంకర్ నాయక్, సంఘం లక్ష్మీబాయి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రమణమ్మ లు ఉన్నారు.

ప్రజాపాలన

## మొలంగూర్‌లో ఘనంగా కాన్షీరాం జయంతి వేడుకలు



శంకరపట్నం మార్చి 15 ప్రజాపాలన రిపోర్టర్:బహుజన సమాజ్ పార్టీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు మాన్యవార్ కాన్షీరాం జయంతి సందర్భంగా బుధవారము శంకరపట్నం మండలం, మొలంగురు గ్రామంలో కాన్షీరాం జయంతి వేడుకలను బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి జక్కని సంజయ్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాన్షీరాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జక్కని సంజయ్ మాట్లాడుతూ సమాజంలో హక్కులకు, గుర్తింపుకు, జీవన ప్రమాణాలకు దూరంగా ఉన్న జాతులకు ఎస్సీ, ఎస్టీ ,బీసీ మైనార్టీ వర్గాలకు న్యాయం జరగాలంటే అధికారం వల్లనే సాధ్యమని చెప్పిన అంబేద్కర్ చెప్పిన సూత్రాన్ని పాటిస్తూ మహనీయుల స్ఫూర్తితో బహుజన రాజ్యాధికారం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహామనిషి మాన్యవర్ కాన్షిరామ్ అని, అంబేద్కర్ కాన్షీరాంల స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో బహుజన రాజ్యాన్ని సాధిస్తామని సంజయ్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షులు దేవునూరి భాస్కర్, మొలంగూర్ సెక్టార్ అధ్యక్షులు యం.డి మహమూద్ అలీ, నాయకులు తుమ్మ రఘుపతి, మొలంగూర్ బూత్ కమిటీ ప్రధాన కార్యదర్శులు కొరపల్లి శివ ప్రసాద్, గాజుల శ్యామ్, నాయకులు దాసరపు పవన్, మొలంగురి రమేష్, శివ స్వామి, సందీప్, మనోహర్,తదితరులు పాల్గొన్నారు.

## గొట్టిముక్కల గ్రామంలో కంటి వెలుగు: సర్పంచ్ పట్లే వెంకటేశ్వర్లు



వికారాబాద్ బ్యూరో 15 మార్చి ప్రజాపాలన : గొట్టిముక్కల గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని గ్రామ సర్పంచ్ పట్లే వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం వికారాబాద్ మండల పరిధిలోని గొట్టిముక్కల గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పట్లే వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ మల్లేశం, కంటి వైద్య నిపుణురాలు అర్చన, సూపర్వైజర్ మీనాక్షి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పట్లే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నయనం ప్రధానం ఇదం శరీరం. శరీర అవయవాలలో కంటే కండ్లు అతి ముఖ్యమైన భాగం అని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కంటి జబ్బుతో బాధపడే ప్రతి ఒక్కరూ కంటి శిబిరానికి వచ్చి తమ కళ్ళను పరీక్షించుకోవాలని హితవు పలికారు. 15 లక్షల ఎంజీఎన్ఆర్ఈజిఎస్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు చేపడుతున్నామని స్పష్టం చేశారు. బిల్ల వెంకటయ్య ఇంటి నుండి మెయిన్ రోడ్డు వరకు, బోయిని గంగయ్య ఇంటి నుండి సుధగల్ల రాములు ఇంటి వరకు, హనుమాన్ మందిర్ నుండి జాకీర్ ఇంటి వరకు, మెయిన్ రోడ్డు నుండి కన్నె శ్రీశైలం ఇంటి వరకు సీసీ రోడ్డు నిర్మాణం పనులు కొనసాగనున్నాయని వివరించారు. 7 లక్షల నియోజకవర్గ అభివృద్ధి నిధులతో కట్ట చెట్టు నుండి మైస అనంతయ్య ఇంటి వరకు ఎస్సీ కాలనీలోని లంద నుండి ఫార్మేషన్ రోడ్డు వరకు సిసి రోడ్డు నిర్మాణం చేపడతామని వివరించారు. గొట్టిముక్కల కంటి వెలుగు కార్యక్రమం వైద్య నిపుణురాలు అర్చన మాట్లాడుతూ కంటికి ఏ చిన్న సమస్య వచ్చినా కంటి పరీక్ష చేయించుకోవాలని సూచించారు. కంటి వెలుగు కార్యక్రమం 2023 మార్చి 15 నుండి 2023 మార్చి 27 వరకు కొనసాగుతుందని స్పష్టం చేశారు. కంటి పరీక్షలు నిర్వహించిన అనంతరం అవసరమైన వారికి కళ్లద్దాలు చుక్కల మందు మందు బిళ్ళలు అందజేయబడునని వివరించారు. మోతాదుకు మించి కంటి సమస్యతో బాధపడే వారు మంచి వైద్యం కొరకు సంబంధిత కంటి ఆసుపత్రులకు సిఫారసు చేయబడునని చెప్పారు. కంటి సమస్యతో బాధపడే వారు కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా రోజుకు 150 నుండి 140 మందికి కంటి పరీక్షలు చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కంటి పరీక్ష నిర్వాహకురాలు మమత ఏఎన్ఎంలు ప్రేమకుమారి రాజకుమారి ఆశా వర్కర్లు లలితా సునీత స్వప్న డేటా ఎంట్రీ ఆపరేటర్ అజహార్ గ్రామ రైతు కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి గ్రామ బి ఆర్ ఎస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ యూత్ ప్రెసిడెంట్ యూనిస్ గ్రామస్తులు నర్సింలు జూకంటి సహదేవరెడ్డి రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఈజీఎస్, పంచాయతీ కార్యదర్శుల సమీక్ష సమావేశం



బోనకల్ ,మార్చి 15 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో ఎంపీడీవో బోడిపూడి వేణుమాధవ్ సమీక్షా సమావేశం నిర్వహించి అందరికీ అవసరమైన సూచనలు ఇవ్వడం జరిగింది.కార్మిక సమీకరణ,మిషన్ అంత్యోదయ డేటాను పూర్తి చేయడం,కంపోస్ట్ ఎరువు ఉత్పత్తి , కంపోస్ట్ షెడ్ యొక్క వినియోగం,ఇంటి పన్ను వసూలు , రసీదు పుస్తకం యొక్క నమోదు,వేతనాలు కోరేవారి (ఎరుపు , నారింజ రంగు సమస్యలు) పెండింగ్‌లో ఉన్న ఆధార్ సీడింగ్ మునుపటి సమయంలో పూర్తి చేయడం,ప్రతిరోజు ఉదయం 10 గంటలకు డి ఎస్ ఆర్ పూర్తి చేయడం, అన్ని ఇతర సాధారణ కార్యకలాపాల పై సలహాలు ఇచ్చినారు. అదేవిధంగా పెద్దబీరవల్లి గ్రామపంచాయతీ నందు కంటి వెలుగు కార్యక్రమాన్ని సందర్శించడం జరిగింది. అనంతరం బోనకల్‌లో అన్ని పాఠశాలల మండల విద్యాశాఖ అధికారి, పంచాయతీ కార్యదర్శులు, కాంట్రాక్టర్‌తో ఎం ఓ ఎం బీ పనులపై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం బోనకల్ గ్రామపంచాయతీ లో వర్క్‌సైట్‌ను పరిశీలించి, మస్టర్ రోల్‌ను ధ్రువీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బోడిపూడి వేణుమాధవ్, ఎంపీ ఓ సుబ్రమణ్య శాస్త్రి, ఎంఈఓ ఇందిరా జ్యోతి, ఏపీవో బసవోజు కృష్ణకుమారి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

## కన్స్యూమర్ ఫోరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా మేకల యాదగిరి...




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): ఆల్ ఇండియా కన్స్యూమర్ ఫోరమ్‌తెలంగాణ రాష్ట్ర కన్స్యూమర్ ఫోరం అధ్యక్షునిగా తనను జాతీయ అధ్యక్షుడు సుభాష్ బిహారీ నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు మేకల యాదగిరి.సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి జిల్లాలోని అన్ని రకాల వ్యాపార సంస్థలు వినియోగదారులకు ప్రతి వస్తువును ఎం ఆర్ పి ధరలకే విక్రయించాలన్నారు. ప్రతి వస్తువు కూడా నాణ్యత కలిగి ఉండాలని లేని యెడల ప్రజలకు విక్రయించరాదని,కల్తీలకు పాల్పడకుండా న్యాయబద్ధంగా వినియోగదారులకు అమ్మకాలు జరపాలని,అలా చేయని పక్షంలో వారిపై కన్స్యూమర్ ఫోరమ్ చట్టరీత్య చర్యలు చేపట్టి వినియోగదారునికిన్యాయం చేకూరే విధంగా చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మేకల యాదగిరితో పాటు తెలంగాణ, ఆంధ్ర రెండు తెలుగు రాష్ట్రాల వినియోగదారులఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ కట్కూరి సందీప్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షురాలుపి.ఎస్.ఎమ్. కేజియా, పెద్దపల్లి జిల్లా అధ్యక్షురాలు కుంభం కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ నామా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు



మధిర మార్చి 15 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడుమధిర లో ఘనంగా బీఆర్ఎస్ లోక్ సభాపక్ష నేత, ఎంపీ నామ నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు.గిఫ్ట్ ఏ స్మైల్ క్రింద తల్లిదండ్రులు లేని ఇద్దరు పేద విద్యార్థులకు రూ.5 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం.పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలతో పాటుగా కేక్ కట్ చేసి మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు.బీఆర్ఎస్ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా మండల పట్టణ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అందులో భాగంగా ముందుగా పార్టీ సోషల్ మీడియా మధిర నియోజకవర్గ ఇంచార్జ్ తాళ్ళూరి హరీష్ బాబు ఆధ్వర్యంలో పట్టణంలోని వసంతమ్మ మానసిక వికలాంగుల సేవా కేంద్రం లో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి అక్కడే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అలానే పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు మొక్కలు నాటి ఎంపీ నామ నాగేశ్వరరావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టణంలోని ఎస్సీ కాలనీ లో తమ తల్లిదండ్రులను కోల్పోయిన ఇద్దరు పేద విద్యార్థులు గద్దల కళ్యాణ్, గుమ్మ చరణ్ తేజ్ వారి చదువు కోసం తాళ్లూరి హరీష్ బాబు ఆధ్వర్యంలో గిఫ్ట్ ఏ స్మైల్ క్రింద రూ.5 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించారు మెయిన్ లో వినాయకుని గుడి వద్ద పట్టణ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మరియు ఆర్.కే అనాథ ఫౌండేషన్ లో అబ్బూరి రామన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో మధిర మున్సిపల్ చైర్మన్ మొండితోక లత జయకర్, ఎంపీపీ మెండెం లలిత వెంకన్న, మునిసిపల్ వైస్ చైర్మన్ శీలం విద్యాలత వెంకటరెడ్డి, మధిర మండల పార్టీ అధ్యక్షుడు రావూరి శ్రీనివాస్ కనుమూరు వెంకటేశ్వర తాళ్లూరి హరీష్ మాధవి అప్పారావు వార్డ్ కౌన్సిలర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బలిజగూడలో మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ప్రగతి నివేదన యాత్ర



ఇబ్రహీంపట్నం మార్చి తేదీ 15 ప్రజాపాలన ప్రతినిధి: ప్రగతి నివేదన యాత్రలో భాగంగా 52వ రోజు యువనేత మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి(బంటీ) పాదయాత్రతో అబ్దుల్లా పూర్ మెట్ మండలం లోని బలిజగూడ గ్రామానికి చేరుకుని గడపగడపకు తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు.కావలసిన అభివృద్ధిని, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.గ్రామ చౌరస్తాలో నిర్వహించిన సమావేశంలో ప్రశాంత్ ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ...గ్రామంలో ప్రధాన సమస్య అయిన సర్వే నంబర్ 55, 56 ల భూ సమస్య గూర్చి జిల్లా మంత్రి సబితా ఇంద్రారెడ్డి , ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి జిల్లా ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకుపోగా, ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు, త్వరలోనే 80 మంది రైతులకు న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు.అంబెద్కర్ సంఘ భవన నిర్మాణం కోసం 10లక్షల రూపాయలు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సహకారంతో బంటీ మంజూరు చేశారు.గ్రామంలో బస్సు సౌకర్యం కల్పిస్తామని అన్నారు.

## ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు తనిఖీ చేసిన కలెక్టర్ హరీష్



ఇబ్రహీంపట్నం మార్చి తేదీ 15 ప్రజాపాలన ప్రతినిధి:ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం 15-3-2023న ప్రారంభం అవగా, రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్ లోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్, ఎల్.బి.నగర్ లోని శివాని జూనియర్ కాలేజీలలో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ హరీష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా గదులలో తిరుగుతూ, పరీక్ష నిర్వహణ తీరును నిశితంగా గమనించారు. విద్యార్థుల హాజరు గురించి కలెక్టర్ ఆరా తీశారు. సీసీ కెమెరాల నిఘాలో పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని చీఫ్ సూపరింటెండెంట్ లకు కలెక్టర్ సూచించారు. క్షుణ్ణంగా తనిఖీలు చేసిన మీదట విద్యార్థులను లోనికి అనుమతించాలని అన్నారు. ప్రతి కేంద్రం వద్ద మహిళా పోలీసు సిబ్బంది విధుల్లో ఉండేలా చూసుకోవాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, తు.చ తప్పకుండా నిబంధనలు అమలయ్యేలా పర్యవేక్షణ జరపాలన్నారు. అన్ని సదుపాయాలను అందుబాటులో ఉండడాన్ని గమనించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్ విద్యాధికారి వెంక్యా నాయక్ ఉన్నారు.

# ఎన్ సి సి తో భవిష్యత్ బంగారం





యాదాద్రి భువనగిరి జిల్లా 15 మార్చి ప్రజాపాలన: విద్యార్థులు క్రమశిక్షణతో పాటు దేశభక్తిని అలవరచుకుని దేశ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని ఆర్మీ అధికారి షబ్బీర్, ఎన్ సి సి అధికారి దూడల వెంకటేష్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం స్థానిక జడ్పిహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 2023-24 సంవత్సరానికి గాను పదో ఎన్సీసీ వరంగల్ బెటాలియన్ ఆధ్వర్యంలో ఆర్మీ వింగ్ కి సంబంధించిన సెలెక్షన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రమశిక్షణ, జాతీయ సమైక్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందించి ఉత్తమ లక్షణాలు గలయువతను తయారు చేసేందుకు ఎన్ సి సి ఉపయోగపడుతుందని అన్నారు. ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగ పరచుకుంటే విద్యార్థుల భావి జీవితం బంగారు బాట అవుతుందని అన్నారు. ఎన్ సి సి క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం ఇంకా ఎన్నో విషయాలు అలవాడుతాయని అన్నారు. దీని ద్వారా భవిష్యత్తులో ఏదైనా సాధిస్తాననే నమ్మకం పెరుగుతుందని అన్నారు. దేశం కోసం పని చేయాలన్న ఆలోచన కలుగుతుందని అన్నారు. ఈ శిక్షణ రెండు సంవత్సరాలు విద్యార్థులకు సైనిక విభాగానికి సంబంధించి డ్రిల్, పరేడ్, వెపన్ ట్రైనింగ్, మ్యాప్ రీడింగ్, హెల్త్ అండ్ అవేర్నెస్, జాతీయ సమైక్యత, సామాజిక బాధ్యత, ఫీల్డ్ క్రాఫ్ట్ బాటిల్ క్రాఫ్ట్ మరియు శారీరక తదితర అంశాలలో ఉంటుందన్నారు. ఈ సందర్భంగా 70 మంది విద్యార్థులకు వారి వారి శారీరక సామర్థ్యాన్ని పరీక్షించి, 19 మంది బాలికలు, 21 మంది బాలురు మొత్తం 40 మందిని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో పదవ తెలంగాణ ఎన్ సి సి బెటాలియన్ వరంగల్ అధికారులు, మరియు ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కోటగిరి శేఖర్, ఖాజా అలీ, మంద సోమరాజు, యోగేశ్వర్ రావు, హరనాథ్ రెడ్డి, సాంబశివ, నవీన్, మురళి, రవి, వేణు, వేరీ స్వరూపరాణి, విజయలక్ష్మి, లక్ష్మమ్మ, స్వర్ణలత, మీరా, కవిత, దుర్గమ్మ, కాడెట్లు, అర్చన, భాను, శ్రీజశ్విని, హేమంత్, అక్షర్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్



బోనకల్ మార్చి 15 ప్రజాపాలన ప్రతినిధి:మండల పరిధిలోని పెద్దబీరవల్లి గ్రామంలో బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఆళ్ల పుల్లమ్మ చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని ప్రతీ ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సొసైటీ అధ్యక్షులు చింతచెరు కోటేశ్వరరావు, గ్రామ పెద్దలు యనమద్ది సత్యనారాయణ, ఎంపీటీసీ కర్లకుంట దేవమణి , హెల్త్ సూపర్వైజర్ దానయ్య, పంచాయతీ కార్యదర్శి గుడికందుల కోటేశ్వరరావు, వార్డు మెంబర్లు, ఏఎన్ఎంలు అంగన్వాడీ కార్యకర్తలు గ్రామ దీపిక ఆశాలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సురేష్ బాబుకు నివాళులర్పించిన సర్పంచ్ నల్లమోతు..



తల్లాడ, మార్చి 15 (ప్రజాపాలన న్యూస్):తల్లాడ మండలంలోని గోపాలపేట గ్రామానికి చెందిన కొప్పుల వెంకటేశ్వరరావు బావమరిది కోట సురేష్ బాబు దశదినకర్మ బుధవారం మణుగూరులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోపాలపేట గ్రామ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో నాయకులు మాచవరపు లక్ష్మణరావు, కూచిపూడి గోపాలరావు, కూచిపూడి రమేష్, నున్నా శ్రీనివాసరావు, నల్లమోతు రామారావు, పేరసాని లత, తదితరులు ఉన్నారు.

## ఇసుక లారీ ముందు ధర్నా చేస్తున్న బిజెపి నాయకులు

**ఆంధ్రా నుండి వందలాది లారీలతో అక్రమంగా ఇసుక రవాణా ఇసుక లారీలను నిలిపివేసిన బిజెపి నాయకులు**

మధిర మార్చి 15 ప్రజాపాలన ప్రతినిధి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఖమ్మం జిల్లా మధిర మీదుగా ప్రతిరోజు రాత్రి వేళలో వందలాది లారీలతో నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుక రవాణా కొనసాగుతుందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ఆరోపించారు. బుధవారం రాత్రి ఆంధ్ర నుండి మధిర మీదుగా తరలి అక్రమంగా వెళుతున్న ఇసుక లారీలను ఆత్కూరు వద్ద స్థానిక బిజెపి నాయకులు అడ్డుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ స్థానిక నాయకులకు సంఘీభావంగా అక్రమ ఇసుకను అరికట్టాలని డిమాండ్ చేస్తూ లారీల ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ అధిక బరువుతో అధిక స్పీడుతో ప్రతిరోజు మధిర మీదగా వందలాది ఇసుక లారీలు ఆంధ్ర ప్రాంతం నుండి తరలి వెళుతున్నాయని ఆయన ఆరోపించారు. జిల్లాకు చెందిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అండదండలతోనే ఇసుక మాఫియా చెలరేగిపోతుందన్నారు. ఇసుక అక్రమ రవాణాపై రాష్ట్ర మంత్రి పువ్వాడ జై కుమార్ నోరు విప్పాలన్నారు. విక్రమ అక్రమ ఇసుకను అరికట్టాల్సిన ఆర్టీవో అధికారులు కానీ మైనింగ్ అధికారులు కానీ ఇటువైపు కన్నెత్తి చూడటం లేదని ఆయన ఆరోపించారు. ఇసుక మాఫియా పై బిజెపి పార్టీ దశలవారీ ఉద్యమం చేస్తుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు చిలివేరు సాంబశివరావు, పాపట్ల రమేష్ రామిశెట్టి నాగేశ్వరరావు మరసకట్ల స్వర్ణాకర్ మీనుగు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నాడు వైఎస్సార్.నేడు భట్టి పాదయాత్రని జయప్రదం చేద్దాం: మధిర మండల పట్టణ కాంగ్రెస్



మధిర మార్చి 15 ప్రజాపాలన ప్రతినిధి మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేడు జరిగే పాదయాత్రను జయప్రదం చేయాలికాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకురావడానికి నాటి వైఎస్సార్ మాదిరిగా నేడు భట్టి మండు వేసవిలో మొదలు పెడుతున్న పాదయాత్ర అదే పంచకట్టు..అదే ఆహార్యం.పార్టీ పట్ల అదే నిబద్ధత, అధిష్టానం మీద విశ్వాసం... అంచెలంచెలుగా ఎదిగిన భట్టిభట్టి పీపుల్స్ మార్చ్ పాదయాత్ర కు సర్వం సిద్దంకాంగ్రెస్ కార్యకర్తల్లో పెరిగిన ఉత్సాహం.ఈనెల 16 నుండి అదిలాబాద్ జిల్లా బోథ్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పిప్పిరి గ్రామం నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేయడానికి రెడీ అయిన సిఎల్పీ నేత భట్టి విక్రమార్క మల్లు 100 రోజులు సాగే పాదయాత్రకు కదలి వస్తున్న ఏఐసీసీ ప్రతినిధులుకలిసి నడువనున్న కాంగ్రెస్ సీనియర్లుతెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కి పెరుగనున్న జవసత్వాలు... దీంతో అధికారానికదగ్గరవుతున్నామని కాంగ్రెస్ శ్రేణుల్లో మరింత పెరిగిన ఉత్సాహంపిప్పిరి లో పాదయాత్ర ప్రారంభానికి మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో ఏర్పాట్లు రెడీమంచిర్యాలలో లక్ష మందితో భారీ బహిరంగ సభకు మొదలైన సన్నాహాలులి ఎప్పటికప్పుడు రాష్ట్ర ఇంచార్జీ ద్వారా సమాచారం తెలుసుకుంటున్న ఢిల్లీ అధిష్టానం పెద్దలు.కాంగ్రెస్ పార్టీ విధానాలను, సిద్ధాంతాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా ఏఐసీసీ ఆదేశాలతో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ను ముందుండి నడిపిస్తున్న తెలంగాణ ఇంచార్జీ.పాదయాత్ర బహిరంగ సభలకు కాంగ్రెస్జాతీయ అధ్యక్షులు ఖర్గే, ప్రియాంకా గాంధీ,కాంగ్రెస్ ముఖ్యమంత్రులు, రానున్నట్లు సమాచారం.ఖమ్మంలో ముగింపు భారీ సభకు రాహుల్, సోనియా వచ్చే అవకాశంఅందరూ కలిసి ప్రజల్లోకి పార్టీని ప్రతి ఒక్కరు నడుం బిగించింది కాంగ్రెస్ పార్టీ అధికారంలో తీసుకురావాలని ఈ పాదయాత్ర ద్వారా ప్రజల్లో మంచి ఫలితాలు వస్తాయని అదే విధంగా నియోజవర్గ మండల పట్టణపరిధిలో ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికులు లాగా పనిచేసి పాదయాత్ర విజయవంతం చేయాలని కోరారు ఈ పాదయాత్రను మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరు పాదయాత్రకు సంఘీభావం తెలుపగలరు.

## రైతులకు మానవత్వంతో సహాయం అందించాలి



వికారాబాద్ బ్యూరో 15 మార్చి ప్రజాపాలన : మానవతా దృక్పథంతో పనిచేసి రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు, రైతుబంధు డబ్బులు అందేలా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీవోలు, తాసిల్దారులతో చేపడుతున్న ధరణి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు నెల రోజుల నుండి రెవెన్యూ సిబ్బంది అందరూ కష్టపడి పనిచేసి ఎక్కువ మొత్తంలో ధరణి సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. అర్హులైన రైతులను గుర్తించి వారికి సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు మనసుపెట్టి పనిచేసి వారికి న్యాయం చేయాలని సూచించారు. తప్పుడు పనులు చేసి ఇబ్బంది పడవద్దని, క్లియర్ టైటిల్, పొజిషన్ లో ఉన్న కేసులను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ సంకల్పం మేరకు ధరణి ద్వారా భూ సమస్యల పరిష్కారం కావాలి తప్ప, కొత్త సమస్యలు సృష్టించరాదన్నారు. ఒక రెవెన్యూ అధికారికి తప్పు చేసినట్లు చెడ్డ పేరు రాకుండా అందరూ బాగా పనిచేయాలని సూచించారు. ఒక పట్టాదారుకు సంబంధించిన ఒక గుంట భూమి కూడా అన్యాయంగా ఇంకొకరికి మార్చకూడదని సూచించారు. ప్రభుత్వానికి సంబంధించిన అసైన్డ్ భూములు, దేవాదాయ భూములు, వక్ఫ్ భూములు ఎక్కడైనా పొరపాటున పట్టా భూములుగా పడినట్లయితే వాటిని గుర్తించి సరిచేసి సంరక్షించాలన్నారు. కోర్టు కేసుల విషయంలో పూర్తి జాగ్రత్తలు వహించి పరిశీలించిన పిదపనే ముందుకు వెళ్లాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగిగా ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలియజేశారు. ధరణి సమస్యల పరిష్కారానికి సంబంధించిన నివేదికలు, రికార్డులను కలెక్టర్ కు పంపేటప్పుడు స్పష్టంగా తప్పులు లేకుండా జాగ్రత్తగా అందించాలన్నారు. జి ఎల్ ఎమ్, సక్సెషన్ పనులకు తప్పనిసరిగా 2010 సంవత్సరపు పహానిలను జతపరచాలని సూచించారు. వచ్చే రెండు నెలలు కష్టపడి పని చేసినట్లయితే దాదాపు అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని కలెక్టర్ తెలిపారు.

## మధిర బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కార్యదర్శిగా బోజడ పుల్లారావు చావలి రామరాజు



మధిర రూరల్ మార్చి 15 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మధిర బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కార్యదర్శిగా పుల్లారావు రామరాజు ఈ సంవత్సరానికి సంబంధించి ఏకగ్రీవంగా అధ్యక్షులుగా బోజడ్ల పుల్లారావు, ప్రధాన కార్యదర్శిగా చావలి రామరాజు, ఉపాధ్యక్షులుగా నెల్లూరు రవి ,సంయుక్త కార్యదర్శిగా పుట్టా శ్రీనివాసరావు, కోశాధికారిగా కాకాని విజయ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికనట్లు ఎన్నికల అధికారి వాసిరెడ్డి వెంకటేశ్వరరావు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎన్నికైన కార్యవర్గాన్ని మధిర ప్రధాన జూనియర్ శ్రీ డి. ధీరజ్ కుమార్ మరియు అదనపు జూనియర్ టి కార్తీక రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా పుల్లారావు మాట్లాడుతూ కొత్త కార్యవర్గాన్ని అభినందించి బెంచి బారుమధ్య సమన్వయంతో సమస్యలు పరిష్కరించుకోవాలని అందర్నీ కలుపుకుంటూ నూతన ,కొత్త భవన నిర్మాణాన్ని త్వరగా నిర్మించడానికి అందరూ సహకరించుకొని, పని చేసుకోవాలని ఈ సందర్భంగా ఉద్ఘాటించారు . ఈ సందర్భంగా కొత్త కార్యవర్గాన్ని న్యాయవాదులు అభినందించారు నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షుడుకు సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



మధిరరూరల్ మార్చి 15 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో బుధవారంనాడుమధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫార్సుతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మాటూరుపేట గ్రామంలో జ్వాలాది రాజేశ్వరికి 11,500 రూపాయలు విలువగల వారి ఇంటి వద్ద న్యాయవాది నెల్లూరి రవి, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు తల్లపురెడ్డి కృష్ణారెడ్డి చేతుల మీదగా అందించారు.ఈ పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య,తోట శ్రీను, తలపురెడ్డి రామకృష్ణారెడ్డి, గోట్టం శివ ఉన్నారు.

## ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత ఎంపీ నామా నాగేశ్వరరావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్



మధిర మార్చి 15 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం నాడు ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత జన హృదయ నేతజిల్లా సంక్షేమకై ప్రతిక్షణం హరితపిస్తున్న నాయకుడుప్రజాసేవలో రాజి లేని తత్వంపేదల పాలిటి అపర్ణ హస్తంటిఆర్ఎస్ లోక్సభ పక్ష నేత ఖమ్మం పార్లమెంట్ సభ్యులు శ్రీ నామా నాగేశ్వరరావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన మొండితోక లత జయకర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంపీగా అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న రాజకీయంగా మంచి పేరున్న నాయకుడిగా వారిజన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూరీ నిండు ఆరోగ్యంఆయుష్ తోఉండాలని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లతా జయాకర్ వారికి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు

## రేవంత్ రెడ్డి ని కలిసిన జవ్వాజి ఆనందరావు బృందం



మధిర మార్చి 15 ప్రజాపాలన ప్రతినిధి మధిర కాంగ్రెస్ పార్టీ నాయకులు రేవంత్ రెడ్డి కలిసి నాయకులుటిపిసిసి అధ్యక్షులు ఎంపీ గౌరవనీయులు శ్రీ రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హత్ సే హాత్ జోడోయాత్ర ఈరోజు నిజామాబాద్ జిల్లా నిజామాబాద్ టౌన్ లో జరుగుచుండగా కాంగ్రెస్ పార్టీ నాయకులు జవ్వాజి ఆనందరావు మరియు వారి బృందం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి సంఘీభావం తెలిపినారు.అనంతరం వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పాదయాత్ర యువతలో కాంగ్రెస్ కార్యకర్తల్లో మహిళా నాయకురాల్లో ఎంతో ఉత్తేజని పెంచుతుందని రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి కర్లపూడి అప్పారావు, మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దోర్నాల వెంకట రవి, ఆవుల గురుబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును విజయవంతం చేయాలి: సర్పంచ్



ఎర్రుపాలెం మార్చి 15 ప్రజాపాలన ప్రతినిధి ఎరుపాలెం మండలంలో కంటి వెలుగును చేయాలని సర్పంచ్ తెలిపారు బుధవారం మామనూరు ఆరోగ్య ఉప కేంద్రం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని మామునూరు గ్రామ సర్పంచి మారాబత్తుల మోహన్ రావు చేతుల మీద ప్రారంభించుట జరిగినది. ఈ కార్యక్రమంలో కంటి పరీక్ష నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు, మందులు, చుక్కల మందు, ఈ కార్యక్రమంలో పీహెచ్జి సూపర్వైజర్ కోట వెంకటేశ్వరరావు , కళ్ళ డాక్టర్ ఏఎన్ఎం రాణి హాస్పటల్ సిబ్బంది, గ్రామ దీపికలు, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు, గ్రామ కార్యదర్శి మల్లారపు శ్రీనివాసరావు ఉప సర్పంచ్ గంగారపు రాధిక కృష్ణారావు బెతి శ్రీనివాసరావు మరియు గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది వందలాదిక గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయుట జరిగినది.

# సినిమాస్కోప్

# సందేశాలకు మహేష్ గుడ్ బై



సూపర్ స్టార్ కృష్ణ వారసుడిగా సినీ రంగ ప్రవేశం చేసిన మహేష్ బాబు తనకంటూ ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ ఏర్పరుచుకోవడంలో సఫలమయ్యాడు. గతంలో అనేక కమర్షియల్ సినిమాలు చేస్తూ వచ్చిన ఆయన ఈ మధ్య కాలంలో చేస్తున్న అన్ని సినిమాల్లోనూ ఏదో ఒక సందేశం ఉండేలా చూసుకుంటు న్నాడు. మీరు గనక గమనిస్తే శ్రీమంతుడు సినిమా మొదలు... బ్రహ్మోత్సవం మహర్షి ఇటీవల విడుదలైన సర్కారు వారి పాట సినిమాలో కూడా సందేశాలు ఉండేలా ప్లాన్ చేసుకున్నాడు. ఇవన్నీ కమర్షియల్ సినిమాలైనా అంతర్లీనం గా ఏదో ఒక సందేశాన్ని ప్రేక్షకులకు ఇచ్చేలా ఆయన ప్లాన్ చేసుకున్నాడు. ప్రస్తుతం మహేష్ బాబు తన 28వ సినిమాని త్రివిక్రమ్ దర్శకత్వంలో చేస్తున్నాడు. హారిక హాసిని క్రియేషన్స్ బ్యానర్ మీద రూపొందుతున్న ఈ సినిమాలో పూజా హెగ్డే శ్రీ లీల హీరోయిన్ గా నటిస్తున్నారు. ఇక ఈ సినిమా ఒక రొమాంటిక్ ఎంటర్టైనర్ జానర్ లో రూపొందుతోందని తెలుస్తోంది. ఇక దర్శకుడు త్రివిక్రమ్ గత సినిమాలను గనక మనం చూస్తే ఆయన కూడా ప్రతి సినిమాతోనూ ఏదో ఒక సందేశాన్ని ప్రేక్షకులకు పంచే ప్రయత్నం చేస్తున్నాడు. కాబట్టి ఈ సినిమాతో కూడా మహేష్ బాబు చేత ఒక సందేశం ఇప్పించే అవకాశాలు కనిపిస్తున్నాయి. కానీ ఈ సినిమా తర్వాత మహేష్ బాబు రాజమౌళి దర్శకత్వంలో ఒక సినిమాలు చేయాల్సి ఉంది. కేఎల్ నారాయణ నిర్మాణంలో భారీ బడ్జెట్ తో ఈ సినిమా రూపంతో పోతోందనే సంగతి ఇప్పటికే క్లారిటీ వచ్చేసింది. ఈ సినిమాతో మహేష్ బాబు ఈ సందేశాత్మక సినిమాల పరంపరకు బ్రేకులు వేస్తున్నాడని తెలుస్తోంది. ఈ సినిమా రచయిత విజయేంద్ర ప్రసాద్ ఇటీవల మాట్లాడుతూ మహేష్ బాబు సినిమాతో ఎలాంటి సందేశం ఇవ్వటం లేదని రెస్టారెంట్ కి వెళ్లి తినే విందు భోజనంలా ఈ సినిమా ఉంటుందని చెప్పుకొచ్చారు. ప్రతి ప్రేక్షకుడు తన జీవితంలో ఎక్స్పీరియన్స్ చేసే లైఫ్ టైం మేమోరిలా ఈ సినిమా ఉంటుందని ఆయన కామెంట్ చేశారు. కాబట్టి మహేష్ సందేశాత్మక చిత్రాలకు బ్రేకులు పడినట్టే చెప్పొచ్చు.

## అన్ని పనులు కంప్లీట్ చేసుకుంటున్న "ధమ్కీ".!





యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో తాను దర్శకత్వం వహించిన చిత్రం "దాస్ కా ధమ్కీ" కూడా ఒకటి. మరి ఈ చిత్రం రిలీజ్ కి సిద్ధం అవుతూ ఉండగా యూనిట్ అయితే అన్ని పనులు శరవేగంగా కంప్లీట్ చేసే పనిలో ఉన్నారు. అయితే ఇప్పుడు సినిమా లాస్ట్ మిక్సింగ్ ని కంప్లీట్ చేసుకున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. దీనితో అయితే ఈసారి రిలీజ్ కి ఎలాంటి ఇబ్బంది లేకుండా అనుకున్న సమయానికి రిలీజ్ అవుతుంది అని చెప్పాలి. ఇక ఈ సినిమాకి లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తుండగా టాలెంటెడ్ హీరోయిన్ నివేత పెత్తురాజ్ హీరోయిన్ గా నటించింది. అలాగే వణ్మయి క్రియేషన్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు. అలాగే ఈ మార్చ్ 22 న అయితే గ్రాండ్ గా పాన్ ఇండియా లెవెల్లో ఈ చిత్రం రిలీజ్ కాబోతుంది.

## ఫ్యామిలీ తో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్



టాలీవుడ్ స్టార్ హీరోల్లో ఒకరైన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రస్తుతం పుష్ప ది రూల్ మూవీ చేస్తోన్న సంగతి తెలిసిందే. రెండేళ్ల క్రితం రిలీజ్ అయిన పాన్ ఇండియన్ మూవీ పుష్ప ది రైజ్ ఎంతో పెద్ద విజయం సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. కాగా దానికి సీక్వెల్ గా రూపొందుతోన్న పుష్ప ది రూల్ పై అందరిలో భారీ అంచనాలు ఉన్నాయి. ఇక ఈ మూవీలో రష్మిక మందన్న హీరోయిన్ గా నటిస్తుండగా క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ దీనిని భారీ యాక్షన్ తో కూడిన మాస్ మూవీగా తెరకెక్కిస్తున్నారు. అయితే ఇటీవల కొన్నాళ్లుగా బిజీ బిజీగా పుష్ప షూటింగ్ లో పాల్గొన్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, తాజాగా ఒకింత బ్రేక్ తీసుకుని తన ఫ్యామిలీ తో కలిసి రాజస్థాన్ వెకేషన్ కి వెళ్లారు. ప్రస్తుతం తన ఫ్యామిలీతో కలిసి ఆయన అక్కడి పలు ప్రదేశాలు చుట్టేస్తూ సరదాగా ఎంజాయ్ చేస్తున్నారు. ఇక కొద్దిసేపటి క్రితం తన భార్య, పిల్లలతో కలిసి అక్కడ నుండి దిగిన ఒక పిక్ ని పోస్ట్ చేసారు అల్లు అర్జున్. ఈ బ్రేక్ టైంని హ్యాపీగా నా ఫ్యామిలీ తో గడుపుతున్నాను అంటూ అల్లు అర్జున్ పోస్ట్ చేసిన ఆ సూపర్ క్లిక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# దసరాకు రంగస్థలం సెంటిమెంటు..




నేచురల్ స్టార్ నాని హీరోగా మార్చి 30న ప్రేక్షకుల ముందుకి రాబోతున్న సంగతి తెలిసిందే. పాన్ ఇండియా లెవల్ లో ఈ సినిమా రిలీజ్ అవుతుంది. ఇక తాజాగా వచ్చిన ఈ మూవీ ట్రైలర్ కూడా సినిమా మీద అంచనాలు అమాంతం పెంచేసింది. నాని కెరియర్ లో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్ ఖాయం అనే మాట సోషల్ మీడియాలో బలంగా వినిపిస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా ప్రమోషన్ లో నాని ఫుల్ బిజీగా ఉన్నారు.సినిమాని అన్ని భాషలలో తీసుకెళ్ళే బాధ్యతని భుజాలపై వేసుకొని తిరుగుతున్నారు. ఇదిలా ఉంటే ఈ సినిమాకి మరో ప్రత్యేకత ఉంది. ఈ మూవీతో స్టార్ దర్శకుడు సుకుమార్ శిష్యుడు శ్రీకాంత్ ఒదేల డైరెక్టర్ గా పరిచయం అవుతున్నాడు. ట్రైలర్ చూస్తుంటేనే అతను ఈ మూవీని పెర్ఫెక్ట్ గా తెరపై ప్రెజెంట్ చేసాడని అర్ధం అవుతుంది. 2018 మార్చి 30న సుకుమార్ రంగస్థలం సినిమా రిలీజ్ అయ్యింది. ఆ మూవీ ఎంత పెద్ద హిట్ అయ్యిందో అందరికి తెలిసిందే.రామ్ చరణ్ కెరియర్ లో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్ మాత్రమే కాకుండా అతనికి నటుడిగా కూడా మంచి ప్రశంసలు తీసుకొచ్చిన చిత్రంగా రంగస్థలం నిలిచింది. ఐదేళ్ళ తర్వాత మరల మార్చి 30న సుకుమార్ శిష్యుడిగా శ్రీకాంత్ ఒదేల ఇంచుమించు అలాంటి ఫ్లేవర్ తోనే ఒక్క దసరాని ప్రేక్షకులకి అందిస్తున్నాడు. యాదృశ్చికంగా జరిగింది అయిన కూడా గురువు సక్సెస్ కొట్టిన రోజున శిష్యుడు కూడా సక్సెస్ అందుకునే ఛాన్స్ వచ్చింది అనే మాట వినిపిస్తుంది.ఇక ఈ మూవీ సక్సెస్ అయితే దర్శకుడిగా శ్రీకాంత్ పేరు కూడా టాలీవుడ్ లో బజ్ అవుతుంది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఇక నాని కూడా శ్యామ్ సింగరాయ్ తర్వాత అంతకు మించు బ్లాక్ బస్టర్ కోసం వెయిట్ చేస్తున్నాడు. దసరా సినిమాతో ఆ స్థాయిలో హిట్ వస్తుందని భావిస్తున్నాడు. దాంతో పాటు తనకి పాన్ ఇండియా ఇమేజ్ ని కూడా ఈ మూవీ తీసుకొస్తుందని భావిస్తున్నాడు.

# అందరికంటే ముందే వచ్చేసిన ఎన్టీఆర్



రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన ఆర్ఆర్ఆర్ సినిమాలోని నాటు నాటు సాంగ్ కి ఆస్కార్ వరించడం ప్రతి భారతీయుడికి గౌరవంగా ఉంది. వారంతా ఈ మూమెంట్ ని చాలా ఎంజాయ్ చేశారు. ఇక ఈ అవార్డు అందుకున్న తర్వాత ఆర్ఆర్ఆర్ టీం అంతా కూడా అమెరికాలో పార్టీలు చేసుకుంటున్నట్లుగా కొన్ని ఫోటోలు బయటకు వచ్చాయి. అయితే ఆ సంగతి పక్కన పెడితే ఎన్టీఆర్ బుధవారం నాడు తెల్లవారుజామున అమెరికా నుంచి హైదరాబాద్ తిరిగి వచ్చారని... ఈ తెల్లవారుజామున ఆయన హైదరాబాదులో ల్యాండ్ అయ్యారని తెలుస్తోంది. అమెరికా నుంచి వస్తున్న ఫ్లైట్ లో ఆయన హైదరాబాద్ లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ విమానాశ్రయంలో ఈ సినిమా నాటు నాటు సాంగ్ కొరియోగ్రాఫర్ ప్రేమ్ రక్షిత్ మాస్టర్ తో కలిసి ల్యాండ్ అయ్యారని తెలుస్తోంది. వీరితో పాటు రామ్ చరణ్ ఉపాసన దంపతులు గాని రాజమౌళి కుటుంబ సభ్యులు కానీ రాలేదని అంటున్నారు. అయితే ఎలా తెలిసిందో ఏమో తెలియదు కానీ తెల్లవారుజాము మూడు గంటలకు కూడా ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున ఎయిర్ పోర్ట్ వద్ద గుమి కూడి ఆయనకు పెద్ద ఎత్తున స్వాగత కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. వారందరి ప్రేమాభిమానాలు చూసి ఉప్పొంగిపోయిన ఎన్టీఆర్ అక్కడే ఉన్న మీడియా వారితో కూడా మాట్లాడినట్టు తెలుస్తోంది. జూనియర్ ఎన్టీఆర్ విలేకరులతో మాట్లాడుతూ "ఎంఎం కీరవాణి చంద్రబోస్ లు ఆస్కార్ అవార్డును స్వీకరించడం బెస్ట్ మూమెంట్ నేను ఆర్ఆర్ఆర్ గురించి చాలా గర్వంగా భావిస్తున్నాను. ఆర్ఆర్ఆర్ని ప్రోత్సహించినందుకు ప్రతి భారతీయుడికి నేను కృతజ్ఞతలు చెప్పాలనుకుంటున్నాను మేము గెలుచుకున్న ఈ ఆస్కార్ అవార్డు ప్రేక్షకులు చిత్ర పరిశ్రమ ప్రేమతో మాత్రమే సాధ్యమైంది అంటూ ఆయన కామెంట్లు చేశారు. ఇక సినిమాల విషయానికొస్తే జూనియర్ ఎన్టీఆర్ తన తదుపరి ఎన్టీఆర్ 30 షూటింగ్ని దర్శకుడు కొరటాల శివతో మార్చి 29 2023న ప్రారంభించనున్నారు.

అంతే కాక ఈ వారం విశ్వాక్ సేన్ దాస్ కా ధమ్కీ ప్రీ-రిలీజ్ ఈవెంట్కు కూడా ఎన్టీఆర్ హాజరవుతారు. మరి రామ్ చరణ్ రాజమౌళి అండ్ మిగతావారు ఎప్పుడు వస్తారు అనేది తెలియాల్సి ఉంది.

# ఉస్తాద్ భగత్ సింగ్" విషయంలో హరీష్ క్లారిటీ.!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా ఇప్పుడు నటిస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో దర్శకుడు హరీష్ శంకర్ తో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. మొదటగా భవదీయుడు భగత్ సింగ్ గా స్టార్ట్ చేసిన సినిమాని ఇప్పుడు మేకర్స్ అయితే ఉస్తాద్ భగత్ సింగ్ గా మార్చారు. మరి సరికొత్తగా అనౌన్స్ చేసిన ఈ సాలిడ్ ప్రాజెక్ట్ పై అయితే ఆల్రెడీ పలు రూమర్స్ ఉన్న సంగతి తెలిసిందే.సినిమా రీమేక్ విషయంలో పలు మార్పులు చేర్పులు విషయంలో అయితే ఇప్పుడు వైరల్ గా మారిన కొన్ని అంశాలపై హరీష్ అయితే లేటెస్ట్ గా స్పందించడం వైరల్ గా మారింది. ఈ వార్తల్లో అయితే ఎలాంటి నిజం లేదని హరీష్ ఖండించాడు. అయితే రీమేక్ సినిమానా లేక ఆ రీమేక్ లో మార్పులు తాను నిజం కాదు అని చెప్పారా అనేది క్లారిటీ రావాల్సి ఉంది. దీనితో అయితే ప్రస్తుతం పవన్ ఫ్యాన్స్ లో కొంచెం క్లారిటీ వచ్చిందని చెప్పుకోవాలి.

PAY BACK TO SOCIETY
SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్
కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం
కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల
కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989